

ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు గ్రీన్‌సిగ్నల్

2

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103

సంపుటి - 2 సంచిక -34 గురువారం 3 ఏప్రిల్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -8 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Districts




# పనులు ఆపండి

## సెంట్రల్ వర్సిటీ భూములపై విచారణ

- నేటికి వాయిదా వేసిన హైకోర్టు
- చెట్లను నరకవద్దని ఆదేశాలు

**హైదరాబాద్,**ఏప్రిల్2(జర్నలిస్ట్ వార్త): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములపై విచారణను తెలంగాణ హైకోర్టు గురువారానికి వాయిదా వేసింది. ఈ భూముల్లోని చెట్లను గురువారం వరకు కొట్టివేయొద్దని ప్రభుత్వాన్ని ఆదేశించింది. కంచ గచ్చిబౌలి భూ వివాదంపై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. పిటిషనర్ తరపు సీనియర్ కౌన్సిల్ రవిచంద్.. తన వాదనలు వినిపించారు. జీవో 54ను రద్దు చేయాలని కోరుతూ వాదనలు జరిగాయి. వట ఫౌండేషన్ తరపున సీనియర్ లాయర్ నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు. ఆ క్రమంలో నిబంధనలకు విరుద్ధంగా టీజీఐఐసీకి భూములు అప్పగించారని తెలిపారు. మిగతాది 2లో...

# వక్ఫ్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

**అనుకూలంగా 288... వ్యతిరేకంగా 232 ఓట్లు**

- 14 గంటలకు పైగా సుదీర్ఘ సమావేశం
- తెల్లవారుజాము వరకూ చర్చ
- అధికార, విపక్షాల విమర్శలు, ప్రతి విమర్శలతో మార్మోగిన సభ
- ప్రభుత్వంపై ఆరోపణలను తిప్పికొట్టిన రిజిజు, అమిత్ షా
- మైనారిటీల హక్కులను హరిస్తున్నారని ప్రతిపక్షాల ధ్వజం



**న్యూ ఢిల్లీ ఏప్రిల్2(జర్నలిస్ట్ వార్త):** సుదీర్ఘ సంవాదాల అనంతరం వక్ఫ్ (సవరణ) బిల్లు-2025కు లోక్సభ ఆమోదం తెలిపింది. విపక్ష ఇండియా కూటమి, ఎంఐఎం తదితర పక్షాల ఆరోపణలను, విమర్శలను అధికార పక్షం గట్టిగా తిప్పికొట్టింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు దీటుగా జవాబిచ్చారు. అధికార, విపక్ష సభ్యుల వాద ప్రతివాదాలతో సభ ప్రతిధ్వనించింది. బుధ వారం మధ్యాహ్నం నుంచి గురువారం తెల్లవారు జాము 2.15 గం.లు దాటే వరకూ చర్చ, ఓటింగ్ ప్రక్రియ కొనసాగింది. బిల్లుకు అనుకూలంగా 288 మంది, వ్యతిరేకంగా 232 మంది సభ్యులు ఓటు వేశారు. 56 ఓట్ల తేడాతో ప్రతిపక్షాల అభ్యంత రాలు వీగిపోయాయి. ఇటీవలి కాలంలో ఇంత సుదీర్ఘ సమయం పాటుమిగతా 2లో...

# నియోజకవర్గానికి లక్షమంది తరలింపు

రజతోత్సవాలపై నియోజకవర్గాల వారీగా సమావేశాలు

మెదక్, నిజామాబాద్ నేతలకు కెసిఆర్



గజ్వేల్ఏప్రిల్2(జర్నలిస్ట్ వార్త): భారత రాష్ట్ర సమితి పార్టీ రజతోత్సవ మహాసభ సందర్భంగా నియోజక వర్గాల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహించాలని నేతలకు పార్టీ అధినేత కెసిఆర్ సూచించారు. సభఏర్పాట్లపై ఆ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఎర్రవెల్లిలోని నివాసంలో సన్నాహక సమవేశం నిర్వహించారు. ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాల ముఖ్యనేతలు సమావేశానికి హాజరయ్యారు.ఈ నెల 27న జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లపై కేసీఆర్ మిగతాది 2లో



## బిసి బిల్లును ఆమోదించకపోతే

# ధర్మ యుద్ధమే

- కేంద్రానికి రేవంత్ రెడ్డి వార్నింగ్ ..
- జంతర్ మంతర్ వద్ద బీసీ సంఘాల ధర్నా
- బీసీల గొంతును వినిపించడానికే
- కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వెల్లడి



న్యూ ఢిల్లీ ఏప్రిల్2(జర్నలిస్ట్ వార్త): బీసీ రిజర్వేషన్ల కోసమే ఢిల్లీ కి వచ్చామని, తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లుకు కేంద్రంలోని మోదీ సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ బిల్లును ఆమోదించకపోతే 10 లక్షల మందితో పరేడ్ గ్రౌండ్‌లో ధర్మయుద్ధం చేస్తామని కేంద్రాన్ని హెచ్చరించారు.ఇక ఈ విషయంపై ఇక ఢిల్లీకి రాబోమని అన్నారు. గల్లీలోనే పోరాటం చేస్తామని అన్నారు.విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ అసెంబ్లీ.ఆమోదించిన . బీసీ బిల్లును పార్లమెంట్ ఆమోదించి..మిగతాది 2లో...

# కామారెడ్డి డిక్లరేషన్ ఏమైంది..?

:కిషన్‌రెడ్డి



ఏప్రిల్2(జర్నలిస్ట్ వార్త): కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో బీసీ రిజర్వేషన్లు పెంచుతామని చెప్పి తర్వాత మరచిపోయారని అన్నారు. ప్రజల నుంచి ముఖ్యంగా బీసీల నుంచి తీవ్రమైన ఒత్తిడి రావడంతో మరో గత్యంతరం లేక 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును శాసనసభలో ఆమోదించారు తప్పితే, బీసీల బాగు కోరి కాదని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. బీసీ సంక్షేమం కోసం ఏడాదికి రూ.20,000 కోట్లు చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం రెండు బడ్జెట్‌లలోనూ ఇచ్చిన హామీలను అమలు చేయలేదని అన్నారు. మిగతాది 2లో

# నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు చెప్పలేమా?

- నాలుగేళ్లు స్పీకర్ నిర్ణయం తీసుకోకపోతే
- కోర్టులు చూస్తూ ఉండాల్సిందేనా?
- రాజ్యాంగ సంరక్షణ కోర్టుల విధి కదా?
- ఫిరాయింపు ఎంఎల్ఎల అనర్హత పిటిషన్లపై
- ప్రశ్నలు సంధించిన సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్
- గవాయ్ ఉప ఎన్నికలు రావంటూ అసెంబ్లీలో
- సిఎం ప్రకటించడాన్ని కోర్టు దృష్టికి తీసుకెళ్లిన
- పిటిషనర్ తరపు న్యాయవాది



హైదరాబాద్ ఏప్రిల్2(జర్నలిస్ట్ వార్త): ఎంఎల్ఎల అనర్హత కేసులో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసిం ది. ఎంఎల్ఎల అనర్హతపై నాలుగేళు స్పీకర్ ఎ లాంటి చర్యలు తీసుకోకపోయినా కోర్టులు చూ స్తూ ఉండాల్సిందేనా? అంటూ సుప్రీం ప్రశ్నించింది. న్యాయస్థానాలు రాజ్యాంగ పరిరక్షకులు గా వ్యవహరిస్తాయని జస్టిస్ బిఆర్ గవాయ్ స్ప ష్టం చేసారు. ఈ కేసులో తెలంగాణ అసెంబ్లీ స్పీక ర్ తరపున సీనియర్ న్యాయవాది జస్టిస్ ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. మిగతాది 2లో

# ఎల్‌ఆర్‌ఎస్ రాయితీ గడువు పొడిగింపు



**హైదరాబాద్: ఏప్రిల్2(జర్నలిస్ట్ వార్త):** లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) రాయితీ గడువును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. ఈ రాయితీ గడువును ఈ నెలాఖరు వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గత నాలుగేళ్లుగా పెండింగులో ఉన్న ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది.ఎల్ఆర్ఎస్ రుసుమును 25 శాతం రాయితీతో చెల్లించేందుకు మార్చి 31వ తేదీ వరకు మొదట గడువు ఇచ్చింది. తాజాగా ఈ గడువును ఏప్రిల్ 30 వరకు పొడిగించింది.రాయితీపై ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించినప్పటికీ ఆశించిన స్థాయిలో రిజిస్ట్రేషన్లు జరగలేదు. ప్రజల నుంచి స్పందన ప్రభుత్వం అనుకున్నంతగా రాలేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం గడువును పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది.

# తక్షణం కాల్పుల విరమణ ప్రకటించాలి

కేంద్రంతో శాంతి చర్చలకు మేం సిద్ధం

లేఖ విడుదల చేసిన మావోయిస్ట్ కేంద్ర కమిటీ



# వక్ఫ్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

లోక్ సభ భేటీ కొనసా గడం ఇదే ప్రథమం. బిల్లుకు ఎన్డీయే ప్రధాన భాగస్వామ్యపక్షాలైన తెదేపా, జేడీ(యు), శివసేన (శిందే), లోకనశక్తి పార్టీ (రామ్విలాస్) మద్దతి వ్వడంతో బాజపాలో ఉత్సాహం ఇనుమడించింది. మరోవైపు విపక్ష ఇండియా కూటమిలోని పార్టీలుముక్తకంఠంతో బిల్లును వ్యతిరేకించాయి. తీవ్ర నిరసనను ప్రకటించిన ఎంఐఎం అదినేత అసదు ద్దీన్ ఒవైసీ తన చేతిలోని బిల్లు ప్రతిని చించివే శారు. వైకాపా కూడా బిల్లుకు ప్రతికూలంగానే స్పందించింది. చర్చ, ఆమోదం కోసం వక్ఫ్ బిల్లు గురువారం రాజ్యసభ ముందుకు రానుంది..ప్రతిపక్షాల అభ్యర్థన మేరకు ఏర్పాటు చేసిన జాయింట్ పార్లమెంటరీ కమిటీకి అభిప్రాయాలు చెప్పే అధికారం లేకపోతే దాని ఉనికి అర్థరహితం అవుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మాదిరిగా కమిటీలు రబ్బర్ స్టాంపులు కాదని, మార్పులను అంగీకరించకపోతే కమిటీకి అర్థం లేదని షా వ్యాఖ్యానించారు.అనంతరం స్పీకర్ ఓం బిర్లా వక్ఫ్ సవరణ బిల్లు 2025పై మాట్లాడుతూ... ఎం.ఎన్. కౌల్ మరియు ఎస్.ఎల్. షక్ధర్ రచించిన 'పార్లమెంటు యొక్క ఆచరణ మరియు విధానం' అనే ప్రామాణిక



గ్రంథాన్ని ఉటంకించారు. కమిటీకి విస్తృత అధికారాలు ఉంటాయని, అది బిల్లును సవరించడమే కాకుండా పునర్నిర్మించగలదని స్పష్టం చేశారు. కమిటీ బిల్లు యొక్క సారాంశం మారకుండా దాని శీర్షికను మార్చవచ్చు లేదా సంక్షిప్త పేరును కూడా ఇవ్వవచ్చు అని స్పీకర్ తెలిపారు. గతంలో ఇతర కమిటీలు కూడా ఇలాంటి సవరణలు చేశాయని ఆయన గుర్తు చేశారు.గత సంవత్సరం పార్లమెంటులో ప్రతిపక్షాల ఆందోళనల మధ్య ప్రవేశపెట్టిన ఈ బిల్లును పరిశీలన కోసం బీజేపీ ఎంపీ జగదాంబికా పాల్ నేతృత్వంలోని జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపారు. ఫిబ్రవరి 13న కమిటీ తన నివేదికను సమర్పించగా, ఫిబ్రవరి 19న క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అయితే, తమ ప్రతిపాదిత సవరణలను తిరస్కరించారని, తమ అసమ్మతి గళాలను నివేదిక నుండి తొలగించారని ప్రతిపక్ష ఎంపీలు ఆరోపించారు.నివేదికల ప్రకారం, కమిటీ ఎన్డీఏ ఎంపీలు ప్రతిపాదించిన 14 మార్పులను అంగీకరించింది, అయితే ప్రతిపక్ష సభ్యులు సూచించిన 44 సవరణలను తిరస్కరించింది. చట్టానికి పేరు మార్చడం, ముస్లిమేతరులను వక్ఫ్ బోర్డుకు ముఖ్య కార్యనిర్వహణాధికారిగా నియమించడానికి అనుమతించడం, రాష్ట్ర ప్రభుత్వాలు కనీసం ఇద్దరు ముస్లిమేతర సభ్యులను రాష్ట్ర వక్ఫ్ బోర్డుకు నియమించే నిబంధన చేయడం, వివాదాస్పద ఆస్తి వక్ఫ్‌కు చెందినదా... లేదా ప్రభుత్వానికి చెందినదా అని నిర్ణయించే అధికారాన్ని జిల్లా కలెక్టర్‌కు ఇవ్వడం, "వక్ఫ్ బై యూజర్" అనే భావనను తొలగించడం, చట్టం ప్రారంభమైన ఆరు నెలల్లోపు ప్రతి వక్ఫ్ ఆస్తిని కేంద్ర డేటాబేస్‌లో నమోదు చేయడం, ట్రిబ్యునల్ నిర్ణయం అంతిమం అనే నిబంధనను తొలగించడం వంటి ముఖ్యమైన మార్పులు ఇందులో ఉన్నాయి.

# బిసి రిజర్వేషన్ బిల్లును ఆమోదించకపోతే ధర్మ యుద్ధమే

(మొదటి పేజీ తరువాయి)

రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు బీసీ సంఘాలు ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నేటి ఉదయం బీసీల పోరు గర్జన ప్రారంభమైంది..

ఈ గర్జనలో పాల్గొన్న రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో కులగణన చేపట్టొద్దంటూ తనపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి ఉన్నా ఆ పని చేశామని అన్నారు. స్థానిక సంస్థలు, చట్ట సభల్లో రిజర్వేషన్లు కావాలంటే జనాభా లెక్క తేలాలన్నారు. అదేవిధంగా రిజర్వేషన్ల అంశాన్ని రాహుల్ గాంధీ దృష్టి తీసుకొచ్చామని అన్నారు. జనాభా తెలియకపోతే రిజర్వేషన్లు ఇచ్చేందుకు లేదని కోర్టులే చెప్పాయని తెలిపారు. దీంతో జనగణనతో పాటు కులగణన చేయాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిందని అన్నారు. దానికి అనుగుణంగా సర్వే చేసి బిసిల లెక్కలు తేల్చామన్నారు..ఈ లెక్కల ప్రకారం బిసి వాటాకు అనుగుణంగా నిధులు, నియామకాలు, చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. బలహీనవర్గాల లెక్క తేల్చాలని మొరార్జీ దేశయ్ మండలి కమిషన్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. 52 శాతం బలహీనవర్గాలకు 27 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని మండలి కమిషన్ ఆనాడే చెప్పిందన్నారు. అయితే, బీజేపీ కుట్ర చేసి మండలి కమిషన్‌కు వ్యతిరేకంగా కమండల్ యాత్ర చేపట్టిందని గుర్తు చేశారు. బీసీల గొంత వినిపించేందుకే ఢిల్లీ లో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని అన్నారు. అసైన్డ్ చట్ట ద్వారా భూస్వాముల స్థలాలను ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కాంగ్రెస్ ఇచ్చిందన్నారు. బీసీలను బలపరిచే ఆలోచనకు బీజేపీ పూర్తి వ్యతిరేకమని అన్నారు.

బీసీల లెక్కలు తేల్చాల్సి వస్తుందని 2021లో జనాభా లెక్కలను వాయిదా వేశారని ఆరోపించారు. దేశంలోనే తొలిసారి తెలంగాణలో బలహీనవర్గాల లెక్క 56.36 శాతంగా తేల్చామని అన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలో కులగణన చేయలేదని సెటైర్లు వేశారు. రిజర్వేషన్లు పెంచడం కేంద్ర పరిధిలోని అంశమని.. ఆ విషయంపై బీజేపీ నేతలు స్పందించడం లేదని అన్నారు. అందుకే తాము ఢిల్లీలో ధర్నా చేపట్టాల్సి వచ్చిందన్నారు. తమకు రిజర్వేషన్లు పెంచుకునేందుకు అనుతిస్తే.. 10 లక్షల మందితో సభ పెట్టి మోడీని సన్మానిస్తామని కామెంట్ చేశారు. దేశంలో రిజర్వేషన్లు పెంచుతారో లేదో ప్రధాని ఇష్టమని.. కానీ, తెలంగాణ రిజర్వేషన్లు పెంచుకునేందుకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దీనిని సఖ్యతలో కోరుతున్నామని, ఈ బిల్లును ఆమోదించకుంటే బిసిలతో కలసి ఎర్రకోటపై తమ జెండాఎగురవేస్తామని అన్నారు.. ఇప్పుడు రిజర్వేషన్ ల కోసం ఢిల్లీలో పోరు చేస్తున్నామని, ఇక భవిష్యత్ లో గల్లీ పోరుకు సిద్ధమవుతామని రేవంత్ తేల్చి చెప్పారు.బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగి ఈ ధర్నాలో 12 బీసీ సంఘాలకు చెందిన సుమారు1500 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే బీసీల పోరు గర్జనకు కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ హాజరయ్యారు.. తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశు ్కమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, బీసీ మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ సహా బీసీ ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, కాంగ్రెస్కు చెందిన బీసీ నేతలు కూడా ధర్నాలో పాలు పంచుకున్నారు. ఇక సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్, డీఎంకే ఎంపీ కనిమొళి, ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఎన్ సి పి శరద్ పవార్ గ్రూప్ ఎంపి సుప్రియా సూలే తో పాలు 29 రాష్ట్రాల ఓబీసీ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని బిసిలకు సంఘీభావం ప్రకటించారు.

# నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు చెప్పలేమా?

ఇదివరకే బిఆర్ఎస్ ఎంఎల్ఎలు పాడి కౌశిక్ రెడ్డి, కెటిఆర్, బిజె పి నేత మహేశ్వర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టి వారి తరఫు లాయ ర్ల వాదనలు విన్నది. అసెంబ్లీ కార్యదర్శి తరపున సీనియర్ లాయర్ అభిషేక్ మను సింఘ్వీ వాద న లు వినిపించనున్నారు. గురువారం ఉదయం 10 గంటలకు ధర్మాసనం సమయం కేటాయించిం ది. బుధవారం విచారణలో ప్రతివాదులుగా ఉన్న తెలంగాణ అసెంబ్లీ స్పీకర్, ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంఎల్ఎల తరఫు వాదనలు సుప్రీంకోర్టు ధర్మాసనం విన్నది. స్పీకర్‌కు రాజ్యాంగం కల్పించిన విశేషాధికారాలను కోర్టులు హరించలేవని, ఒకసారి ఆయన నిర్ణయం తీసుకున్నాకే న్యాయ సమీక్షకు అవకాశముంటుం దని ముకుల్ రోహిత్గీ కోర్టులో వాదించారు. స్పీకర్ కాలపరిమితితో నిర్ణయం తీసుకోవాలని కోర్టు చెప్పడం భావ్యం కాదని రోహత్గీ తెలిపారు. ఒక రాజ్యాంగ వ్యవస్థపై మరో రాజ్యాంగ వ్యవస్థ పెత్తనం చేయలేదని వాదనలు వినిపించారు.రోహిత్గీ వాదనలపైన స్పందించిన జస్టిస్ గవాయ్ ఆసక్తికర ప్రశ్నలు సంధించారు. సరైన



సమయంలో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు చెప్పలేమా అని ప్రశ్నించారు. ఈ మేరకు స్పీకర్‌కు విజ్ఞప్తి చేయడం లేదా ఆదేశించడమో చేయలేమా అంటూ వ్యాఖ్యానించారు. దీనిపై రోహత్గీ స్పందిస్తూ ఎంఎల్ఎలపై చర్యలు తీసుకోవాలని స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన వారంలోనే న్యాయస్థానంలో పిటిషన్ వేశారన్నారు. ఒకదాని తర్వాత మరొక రిట్ పిటిషన్లు దాఖలు చేస్తూ వచ్చారని కనీసం పరిశీలించే అవకాశం కూడా లేకుండా పిటిషన్లు వేశారని వెల్లడించారు. ఫిరాయింపుపై పిటిషనర్ల ఇష్టానుసారం స్పీకర్ వ్యవహరించలేరని రోహత్గీ చెప్పారు. 2024 మార్చి 18న పిటిషనర్లు స్పీకర్‌కు ఫిర్యాదు చేశారని, 2025 జనవరి 16న 10 మంది ఎంఎల్ఎలకు నోటీసులు జారీ చేసి స్పీకర్ తన విధులు నిర్వర్తిస్తున్నారని ఆయన అని కోర్టుకు తెలిపారు. ఈ పిటిషన్లపై ఫిర్యాదులు ఇచ్చినా స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఎందుకు చర్యలు తీసుకోలేదని కోర్టు పలుమార్లు అసహనం వ్యక్తం చేసింది. ఉప ఎన్నికలు రావంటూ సిఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ప్రకటించిన అంశాన్ని కౌశిక్‌రెడ్డి తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

# తక్షణం కాల్పుల విరమణ ప్రకటించాలి

## లేఖ విడుదల చేసిన మావోయిస్ట్ కేంద్ర కమిటీ

రాయపూర్,ఏప్రిల్2(జర్నలిస్ట్ వార్త): తక్షణం కాల్పుల విరమణ ప్రకటించాలని,కేంద్రంతో శాంతి చర్చలకు మేం సిద్ధంగా ఉన్నామని, మావోయిస్ట్ కేంద్ర కమిటీ లేఖ విడుదల చేసింది. దీనిని బట్టి చూస్తే ఇటీవలి వరుస ఎదురుదెబ్బలతో డీలాపడ్డ మావోయిస్టులు ఒక్కసారిగా తమ స్వరం మార్చారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడే మావోయిస్టులు తాజాగా శాంతి చర్చల అంశాన్ని తెరపైకి తెచ్చారు. కేంద్రంతో చర్చలకు తాము సిద్ధమని ఓ లేఖ విడుదల చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ– పేరుతో ఈ లేఖ విడుదలైంది. భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ– అధికార ప్రతినిధి అభయ్ కేంద్రానికి ఒక లేఖను విడుదల చేశారు. నక్సల్ ప్రభావిత రాష్ట్రాలైన ఛత్తీస్ ఘడ్, ఒరిస్సా, మధ్యప్రదేశ్, తెలంగాణ, జార్ఖండ్, మహారాష్ట్రలలో తక్షణమే కేంద్ర బలగాలు కాల్పులను నిలిపివేయాలని ఆ లేఖలో కోరారు. తాము కూడా కాల్పుల విరమణను పాటించి శాంతి చర్చలకు సానుకూల వాతావరణాన్ని కల్పిస్తామని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాంతి చర్చలకు ముందుకొస్తే అందుకు తాము సిద్ధంగా ఉన్నామంటూ మావోయిస్టులు ఆ లేఖలో స్పష్టం చేశారు.

# సెంట్రల్ వర్సిటీ భూములపై విచారణ

(మొదటి పేజీ తరువాయి)

ఈ భూములపై వట ఫౌండేషన్, హెచ్‌సీయూ విద్యార్థులు దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టులో విచారణ జరిగింది. ఈ భూమిని జాతీయ ఉద్యానవనంగా గుర్తించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీంతో హైకోర్టు విచారణ చేపట్టింది. సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా ప్రభుత్వం భూములను టీజీఐఐసీకి అప్పగించిందన్నారు. 2003లో 400 ఎకరాలను అప్పటి ప్రభుత్వం ఐఎంజీ అకడమిక్ భారత్‌కు విక్రయించారని వివరించారు. అంటే.. 5-8-2003లో నాడు ఎకరా భూమిని రూ. 50 వేలకు విక్రయించారని తెలిపారు. ఆ సమయంలో ఒక ఎకరం భూమి రూ. 26 లక్షలు విలువ ఉంటే.. కేవలం రూ. 50 వేలకు విక్రయించారని హైకోర్టు దృష్టికి ఆయన తీసుకు వెళ్లారు. ఇక 2006లో ప్రభుత్వం మారగానే ఈ భూముల విక్రయం.. నిబంధనలకు విరుద్ధంగా జరిగిందని.. ఈ నేపథ్యంలో వాటిని వెనక్కి తీసుకుందని తెలిపారు. నాటి నుంచి ఐఎంజీ భారత్ కోర్టులో ఈ భూమి కోసం పోరాడుతుందని గుర్తు చేశారు. ఐఎంజీ కేసులో ఇప్పటి వరకు ఈ భూమి ఫారెస్ట్ ఏరియా అని ఒక్క వాదన కూడా జరగలేదని..ఈ విషయాన్ని గమనించాలని హైకోర్టును ఆయన కోరారు. అలాగే ఈ భూమి ఎక్కడా ఫారెస్ట్ ఏరియాగా ప్రభుత్వం నోటిఫై చేయలేదన్నారు. ఇక గూగుల్ మ్యాప్‌లో మాన్సన్ ఏరియా బట్టీ- ఫారెస్ట్ ఏరియాగా కనిపిస్తుందని కోర్టుకు తెలిపారు. ఇది కేవలం ఇండస్ట్రీ భూమి మాత్రమేనని.. ఇది ఫారెస్ట్ ఏరియా మాత్రం కానే కాదని ఆయన వివరించారు. ఇక్కడ హెలిప్యాడ్‌లు సైతం నిర్మించారని గుర్తు చేశారు. డిఫెన్స్ మినిస్టర్ వచ్చినా ఇక్కడే హెలికాప్టర్ ల్యాండ్ అవుతుందని కోర్టుకు ఆయన విన్నవించారు. ఈ వాదనలు విన్న తెలంగాణ హైకోర్టు తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది. గురువారం మధ్యాహ్నం 2.15 గంటలకు ఈ కేసును విచారిస్తామని కోర్టు స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో గురువారం వరకు ఆ భూమిలో ఎటువంటి చెట్లు నరకవద్దని ప్రభుత్వానికి హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

# కామారెడ్డి డిక్లరేషన్ ఏమైంది..?

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సమగ్ర సర్వేలో బీసీల జనాభా 46 శాతం అని చెబుతున్నప్పుడు మీ మంత్రివర్గంలో 46 శాతం బీసీలు ఉన్నారా అని ప్రశ్నించారు.సగానికి పైగా ఉన్న బీసీలకు మీరిచ్చిన మంత్రి పదవులు రెండంటే రెండేనని, దీనిని బట్టే తెలుస్తుంది బీసీల మీద మీకు ఎంత ప్రేమ ఉందోనని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం బీసీల సంక్షేమం, అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తోందని తెలిపారు. బీసీ జాతీయ కమిషన్‌కు రాజ్యాంగబద్ధతను కల్పించింది మోదీ ప్రభుత్వమేనని తెలిపారు. మోదీ విద్య, ఉద్యోగాల్లో బీసీ రిజర్వేషన్లను కచ్చితంగా అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికల్లో బీసీలకు ఇచ్చిన హామీల అమలులో వైఫల్యాలనుంచి ప్రజల దృష్టి మళ్లించే రాజకీయ కుట్రలు చేస్తున్నారని కిషన్‌రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ధ్వజమెత్తారు.

# నియోజకవర్గానికి లక్షమంది తరలింపు



(మొదటి పేజీ తరువాయి)

పార్టీ నేతలకు దిశానిర్దేశంచేశారు. నియోజకవర్గానికి లక్ష మందికి తగ్గకుండా సభకు తరలించేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. మహాసభ ప్రజలకు మనోధైర్యం వచ్చేలా ఉండాలని.. మహాసభకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు- చూసుకోవాలని నేతలకు సూచించారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు, సిద్దిపేట జిల్లా పార్టీ అధ్యక్షుడు కే ప్రభాకర్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు చింత ప్రభాకర్, మాణిక్ రావు, మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ్ రెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరీ సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, భూపాల్ రెడ్డి, పార్టీ నేతలు జైపాల్ రెడ్డి, ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. ఉమ్మడి నిజామాబాద్‌కు చెందిన నేతలు, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, గణేశ్ గుప్తా, గంప గోవర్ధన్, జాజుల సురేందర్, హనుమంత్ షిండే, నిజామాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షుడు ఆశన్న గారిజీవన్ రెడ్డి, కామారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు ముజీబుద్దీన్, ఆయేషా షకీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు

పర్వతగిరి/ఏప్రిల్2(జర్నలిస్ట్ వార్త): పర్వతగిరి మండలంలో నిర్వహించిన పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. బుదవారం పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల వ్యాప్తంగా 536 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకావలసి ఉండగా ముగ్గురు విద్యార్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు. మొత్తం 3 సెంటర్లలో పరీక్షలు జరగగా ఎక్కడ ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగాయని పేర్కొన్నారు. మండలంలోని జడ్.పి.హెచ్.ఎస్ పర్వతగిరి, మోడల్ స్కూల్, సోషల్ వెల్ఫేర్ 3 సెంటర్ల చీఫ్ సూపరెండెంట్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, ఇన్విజిలేటర్లకు అభినందనలు తెలిపారు.

# ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు గ్రీన్‌సిగ్నల్

## ఆరు నెలల్లోనే
## రెండుఎయిర్‌పోర్టులకు అనుమతి
## - రోడ్లు, భవనాలశాఖ
## మంత్రికోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

హైదరాబాద్: ఏప్రిల్2(జర్నలిస్ట్ వార్త): ఆదిలాబాద్ జిల్లాలో ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం సన్నద్ధం అవుతున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక వరంగల్ జిల్లా మామునూర్ ఎయిర్ పో ర్టుకు అనుమతులు సాధించిన సంగతి తె లిసిందే. అనతికాలంలోనే అదనంగా ఆదిలాబాద్‌కు ఎయిర్ పోర్ట్ మంజూరుకావ డం గమనార్హం. ఈ విషయాన్ని రోడ్లు భ వనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రె డ్డి అధికారికంగా వెల్లడిస్తూ ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు ప్రత్యకంగా శుభాకాంక్ష లు తెలియజేశారు. ఆదిలాబాద్‌కు ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు సంబంధించి



పౌరవిమానాశ్రయానికి భారత వాయుసేన అంగీకారం తెలిపినట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి తెలంగాణలో ఏయిర్‌పోర్టుల ఏర్పాటుకు ప్రత్యేక శ్రద్ధతో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి కృషితో మామునూర్, నేడు ఆదిలాబాద్ ఎయిర్ పోర్టులకు అనుమతుల మంజూరులో సహకరించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడులకు మంత్రి కోమటిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. కేవలం ఆరు నెలల స్వల్పవ్యవధిలోనే రెండు ఎయిర్ పోర్టులకు అనుమతులు సాధించడం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అవిశ్రాంత కృషికి దక్కిన ఫలితమని మంత్రి కోమటిరెడ్డి అభివర్ణించారు.

మున్ముందు వాయుసేన శిక్షణ కేంద్రం

ఆదిలాబాద్ జిల్లాలో భవిష్యత్తులో వాయిసేన శిక్షణ కేంద్రాన్ని నెలకొల్పే అవకాశాలను కూడా పరిశీలిస్తున్నట్లు భారత వాయుసేన నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి అందిన లేఖలో పేర్కొన్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు. ఆదిలాబాద్ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేసి, పౌరవిమాన సేవలను అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది డిసెంబర్ 18వ తేదీన చేసిన అభ్యర్థనకు భారత వాయుసేన అధికారులు సముఖతవ్యక్తం చేయడంతో పాటు అక్కడే భవిష్యత్తులో వాయుసేన శిక్షణా కేంద్రం ఏర్పాటును పరిశీలిస్తున్నట్లు లేఖలో తెలిపారని మంత్రి వెల్లడించారు. పౌర విమాన సేవలను ప్రారంభించేందుకు కావాల్సిన అనుమతులు మంజూరు చేస్తున్నట్లు వాయుసేన అధికారులు లేఖ ద్వారా తెలిపినట్లు ఆయన వివరించారు.

# పేదలందరికీ సన్నబియ్యం ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యం



వర్ధన్నపేట/ఏప్రిల్2(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ రాష్ట్రంలోని పేదలందరికీ సన్న బియ్యం పంపిణీ చేయాలనుకోవడం కాంగ్రెస్ పార్టీ నిర్ణయమని వర్ధన్నపేట ఏఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు. కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంతో మాత్రమే ఈ కార్యచరణ సాధ్యమని అన్నారు. బుధవారం వర్ధన్నపేట మండలం కట్ర్యాల గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన సన్నం బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. వారి వెంట పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, రేషన్ లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# యూనివర్సిటీ భూములు అమ్ముకునే ఆలోచన మానుకోవాలి

- అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలి
- లేనియెడల ప్రజా సంఘాలను ఐక్యం చేసుకొని ఉద్యమిస్తాం
- అంబేద్కర్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జన్ను నర్సయ్య



**వర్ధన్నపేట/ఏప్రిల్2(జర్నలిస్ట్ వార్త):** వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు బుధవారం సమావేషమైనారు. ఈ సందర్భంగా తెలంగాణ అంబేద్కర్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జన్ను నర్సయ్య మాట్లాడుతూ హైదరాబాదులోని సెంట్రల్ యూనివర్సిటీ సంబంధించిన 400 ఎకరాల భూములు అమ్ముకునే ఆలోచన విరమించుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సెంట్రల్ యూనివర్సిటీ భూములను కార్పొరేట్ శక్తులకు అప్పగించడానికై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టడం విచారకరమన్నారు. భూముల అమ్మకాలను నిలిపివేయాలని అడ్డుకుంటున్న విద్యార్థులను బలవంతంగా పోలీసుల చేత అరెస్టులు చేయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నారు. అరెస్టు చేసిన విద్యార్థులను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సంఘాలను ఐక్యం చేసుకుని ఆందోళన చేపడతామని హెచ్చరించారు. వారి వెంట తెలంగాణ అంబేద్కర్ సంఘం వరంగల్ జిల్లా కన్వీనర్ తాటికాయల వివేకానంద, జిల్లా కో కన్వీనర్ జంగిలి భాస్కర్ ఉన్నారు.

# ప్రతి పేదవాడి ఇంటికి సన్నబియ్యం




పర్వతగిరి/ఏప్రిల్2(జర్నలిస్ట్ వార్త): ప్రతి పేదవాడి ఇంటికి సన్నబియ్యం చేరాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. బుధవారం మండలంలోని రోళ్ళకల్లు గ్రామంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవాడి ఇంటికి సన్నబియ్యం చేరాలన్న చారిత్రాత్మక పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శ్రీకారం చుట్టారని అన్నారు. ఏ ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని రద్దు చేయలేని విధంగా ఈ పథకాన రూపొందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో వెంకటస్వామి, ఎంపీడీఓ శంకర్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# కలకలం రేపిన వార్త కథనం

- గ్రామంలో ప్రతిచోట ఇదే చర్చ



## వాట్సాప్ లో బూతు పురాణం

- మద్యం మత్తులో జరిగిన సంఘటన - ఓ వ్యక్తి ఇతర కుటుంబ సభ్యులపై దూషణ
- ఆ బూతు పురాణం రికార్డు చేసిన ఇరువురు వ్యక్తులు - వాట్సాప్ లో ఫార్వర్డ్ చేయగా మండలంలో హల్చల్
- జరిగిన ఘటనలో మండిపడుతున్న బాధిత కుటుంబాలు - పర్వతగిరి మండలంలో హాట్ టాపిక్ గా మారిన రికార్డుల మోత

పర్వతగిరి/ఏప్రిల్1(జర్నలిస్ట్ వార్త): ముగ్గురు వ్యక్తులు సరదాగా మద్యం సేవించడానికి మంగళవారం సిట్టింగ్ చేశారు. ఈ క్రమంలో మద్యం సేవిస్తున్న ముగ్గురు వ్యక్తులలో ఓ వ్యక్తి పూర్తిగా మద్యం మత్తులో మునిగిపోయాడు. మత్తులో ఉన్న ఆ వ్యక్తి గ్రామంలోని పలు కుటుంబాల పట్ల అసభ్యకరంగా దూషించి మాట్లాడారు. ఈ సందర్భాన్ని తనతో పాటు మద్యం సేవిస్తున్న మరో ఇద్దరు వ్యక్తులు ఆయన మాట్లాడి మాటలను తమ ఫోన్ల ద్వారా సరదాగా రికార్డు చేశారు. అంతటితో ఆగకుండా గ్రామంలోని వాట్సప్ గ్రూపులలో రికార్డు చేసిన దూషణ ఫార్వర్డ్ చేశారు. ప్రస్తుతం రికార్డుల మోత గ్రామంలో హల్చల్ సృష్టిస్తున్నాయి. మద్యం మత్తులో ఉన్న వ్యక్తి గ్రామంలో సుమారు 20 కుటుంబాల వారిని అసభ్య పదజాలంతో దూషించారు. పోలీస్ స్టేషన్ లో వారిపై కేసులు పెట్టి వారికి సరైన బుద్ధి చెప్పాలని గ్రామ పెద్దలు మాట్లాడారు. ఇంతలోనే రికార్డింగ్స్ చేసిన ఇరువురు వ్యక్తుల్లో ఒక వ్యక్తి స్థానికంగా కనిపించడం లేదని సమాచారం. గ్రామంలో ఏ నోట విన్నా, నలుగురు ఒకే చోట కూడినా రికార్డు పురాణమే చర్చించుకుంటున్నారు. పలువురి కుటుంబాలపై దూషణలు చేసిన వ్యక్తి గతంలోనూ పలు విషయాల్లో తల దూర్చి ఇబ్బందులకు గురయ్యారు. అయినా అతని తీరు మార్చుకోకపోగా ప్రతి విషయంలో తల దురుస్తున్నారని, గ్రామస్తులు మండిపడుతున్నారు. కుటుంబాలను దూషించిన విషయాన్ని అంత తేలిగ్గా వదలకూడదని పలువురు గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.

**పర్వతగిరి/ఏప్రిల్2(జర్నలిస్ట్ వార్త)** వాట్సాప్ లో బూతు పురాణం 'అనే కథనం 'జర్నలిస్ట్ వార్త' దినపత్రికలో బుధవారం ప్రచురితమైంది. దీంతో గ్రామంలో ఆ వార్త కథనం కలకలం రేపింది. వార్త కథనానికి సంబంధించిన పేపర్ క్లిప్పింగ్ పలు గ్రామాల్లోని వాట్సాప్ గ్రూపుల్లో చెక్కర్లు కొడుతుంది. ఆ గ్రామస్తులతో పాటు వివిధ గ్రామాల్లోని ప్రజలు ఆసక్తిగా చదివారు. గ్రామంలో జరిగిన సంఘటన పత్రిక ప్రతినిధుల వద్దకు ఎలా వెళ్లిందని కొందరు వ్యక్తులు ఆరా తీశారు. ఘటన జరిగిన గ్రామానికి చెందిన కొందరు వార్త కథనం నిజమేనని 'జర్నలిస్టు వార్త' ప్రతినిధితో ఫోన్లో మాట్లాడారు. ఇటువంటి విషయాలను సీరియస్ గా తీసుకొని భవిష్యత్తులో ఇలాంటివి మరోమారు పునరావృతం కాకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# పేదలందరికీ కడుపునిండా పౌష్టిక ఆహారం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- దేశంలోనే తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలో సన్నబియ్యం పంపిణీ
- వచ్చే 4 సంవత్సరాలు రేషన్ షాపుల ద్వారా ఈ పంపిణీ కొనసాగుతోంది
- ఇది ప్రజా ప్రభుత్వం - పేద ప్రజల మేలు కోరే ప్రభుత్వం



**హనుమకొండ/ఏప్రిల్2(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 43, 44వ డివిజన్ పరిధిలోని మామునూర్, తిమ్మాపూర్ పెన్షన్ పూర్, భట్టుపల్లి గ్రామంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే పేదలకు బియ్యం పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మానిఫెస్టో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది కానుకగా సన్నబియ్యం పంపిణీ లాంఛనంగా ప్రారంభించారని తెలిపారు. శ్రీమంతుల తరహాలో పేదలు సన్నబియ్యం తినాలనే ఆలోచనతో దేశ వ్యాప్తంగా ఏ రాష్ట్రంలో లేని సన్నబియ్యం పథకం ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ పథకం చరిత్రలో నిలిచి పోతుందని రేపు రాబోయే రోజుల్లో ఏ ముఖ్యమంత్రి పదవిలో ఉన్నా ఈ పథకాన్ని కొనసాగించాల్సిందే అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 2,70,148 మంది ప్రజలకు ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం అందిస్తున్నట్టు ఎమ్మెల్యే నాగరాజు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ ఎపుడు పేదలకోసమే ఆలోచిస్తుందని, అందుకే వారి ఆకలి తీర్చేందుకు ఈ పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. నాయకురాలు సోనియాగాంధీ ఆహార భద్రత చట్టం తీసుకొచేందుకు ఎంతో కృషి చేసారని చెప్పారు. పేదలకు కడుపు నిండా అన్నం పెట్టేందుకు ఈ పథకం తేవడం జరిగింది. ఇంత పెద్ద కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, కొండా సురేఖ లకు ప్రత్యేక కృత్షతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, కాజీపేట తహాశీల్దార్ బావ్ సింగ్, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, డివిజన్ పరిధిలోని తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ జవహర్ నగర్ డంపింగ్ యార్డును పరిశీలించిన కలెక్టర్లు, కమిషనర్

- ఆధునిక టెక్నాలజీతో వివిధ పద్ధతుల పరిశీలన
- జీడబ్ల్యూఎంసీ పరిధిలోనూ ఇదే తరహా విధానం అమలుకు యోచన
- రాంపూర్ డంపింగ్ యార్డును పరిశీలించనున్న రాంకీ సంస్థ ప్రతినిధులు







**హైదరాబాద్/ఏప్రిల్2(జర్నలిస్ట్ వార్త):** హైదరాబాద్ జిహెచ్ఎంసి పరిధిలోని జవహర్ నగర్ డంపింగ్ యార్డును హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారదా, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే బుధవారం సందర్శించారు. జీహెచ్ఎంసీలో అమలవుతున్న ఘన వ్యర్థాల నిర్వహణ పద్ధతి, చెత్త నుంచి విద్యుత్తు తయారీ, చెత్త ట్రాన్స్ ఫర్ తయారీ స్టేషన్లను పరిశీలించారు. హైదరాబాద్ వివిధ డివిజన్ల నుండి చెత్తను ఏ విధంగా తరలిస్తున్నారు, డంపింగ్ యార్డు వద్ద ఎలాంటి పద్ధతులను అనుసరిస్తున్నారు, చెత్తను ఏ విధంగా రీసైక్లింగ్ చేస్తున్నారనే విషయాలను క్షేత్రస్థాయిలో అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్పై స్టడీ టూర్లో భాగంగా డంపింగ్యార్డ్ను సందర్శించిన కలెక్టర్లు అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. చెత్త నుండి వేరు చేయడానికి అనుసరిస్తున్న ఆధునిక పద్ధతులు, వ్యర్థ పదార్థాల ద్వారా వివిధ రకాల ఉత్పత్తి, నిర్వహణ గురించి కలెక్టర్లు, జిడబ్ల్యు ఎంసీ కమిషనర్ లకు ఘన వ్యర్థాల నిర్వహణ చేపడుతున్న రాంకీ సంస్థ ప్రతినిధులు వివరించారు. జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ కు ప్రతిరోజు వస్తున్న1000 మెట్రిక్ టన్నుల చెత్త, సెగ్రిగేషన్, ఆ తదుపరి ప్రక్రియ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాంకీ సంస్థ ప్రతినిధులు వివరించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ పరిధిలోని వివిధ డివిజన్ల నుండి డంపింగ్ యార్డ్ కు వస్తున్న చెత్త, ఇతర వ్యర్థాలను ఏ విధంగా చేస్తే బాగుంటుందని సంస్థ ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లగా, శాశ్వత పరిష్కారానికి ఉన్న అవకాశాలను పరిశీలించేందుకు వరంగల్ కు ఒక కమిటీని శుక్రవారం పంపించనున్నట్లు రాంకీ సంస్థ ప్రతినిధులు కలెక్టర్లకు వివరించారు. ఈ సందర్భంగా హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ చెత్తతో విద్యుత్తును ఉత్పత్తి చేయడం అద్భుతమని పేర్కొన్నారు. హైదరాబాద్లోని చెత్తను జవహర్నగర్ డంపింగ్ యార్డ్కు తరలించి ఆధునిక టెక్నాలజీతో అద్భుతాలు సృష్టించడం అభినందనీయమని కలెక్టర్లు కొనియాడారు. జవహర్నగర్ డంపింగ్ యార్డులో చెత్త నుంచి కరెంట్, గ్యాస్ను తయారు చేస్తున్న విధానాన్ని పరిశీలించామని, ఇదే తరహాలో గ్రేటర్ వరంగల్ లో అభివృద్ధి చేస్తామని చెప్పారు. డంపింగ్యార్డ్లో కొత్త టెక్నాలజీతో చేస్తున్న అధ్యయనాలు బాగున్నాయని వారు కితాబిచ్చారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాంపూర్ డంపింగ్ యార్డును జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ వద్ద సాలీడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నిర్వహణ బాధ్యతలను నిర్వహిస్తున్న రాంకీ సంస్థ ప్రతినిధులు శుక్రవారం సందర్శించనున్నారు. రాంపూర్ డంపింగ్ యార్డ్ వద్ద ఎలాంటి పద్ధతులను అనుసరిస్తే ఇబ్బందులు ఉండవనే అవకాశాలను పరిశీలిస్తారు.

# ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలి

- ఈనెల 8వ, తేదీన హైదరాబాదులో ప్రజాధర్నా - వరంగల్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో పోస్టర్ ఆవిష్కరణ
- ధర్నాను జయప్రదం చేయాలి: న్యూ డెమోక్రసీ నాయకులు




**వరంగల్/ఏప్రిల్2(జర్నలిస్ట్ వార్త):** సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 8వ, తేదీన హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ సెంటర్లో ఉదయం 11 గంటలకు చేపట్టే ప్రజా ధర్నా జయప్రదం చేయాలని కోరుతూ బుదవారం వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో ఆ పార్టీ నాయకులు పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరిట మధ్య భారతంలో ఆదివాసి జాతి ప్రజలపై కేంద్ర, రాష్ట్ర బిజెపి ప్రభుత్వాలు చేస్తున్న హత్యాకాండను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ ప్రజలు జల్ జంగిల్ జమీన్ ఇజ్జత్ అమరా హై అంటూ అడవిని, అడవిలోని సహజ సంపద, ఖనిజ సంపద వనరులను కాపాడుకునేందుకు పోరాడుతున్నారని తెలిపారు. వారిపై బిజెపి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రూర మారణ కాండను అమలు చేస్తున్నాయని ఆయన అన్నారు. ఆదివాసి గిరిజన ప్రజల హక్కుల రక్షణ కోసం రాజ్యాంగంలోని 5,6 షెడ్యూల్లో చేసిన చట్టాలను మోడీ అమిత్ షా ప్రభుత్వం కాలరాస్తూ, రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నదని ఆయన విమర్శించారు. ప్రత్యేకించి చత్తీస్ గడ్ రాష్ట్రంలో ఆదివాసుల మీద పెద్ద ఎత్తున అణచివేత, నిర్బంధము, జాతిహననాన్ని కొనసాగిస్తున్నదని తెలిపారు. ఈ హత్యాకాండ బహుళ జాతి సంస్థలకు, దళారీ నిరంకుశ కార్పొరేట్ సంస్థలకు అడవులను కట్టబెట్టేందుకు పూనుకున్నారని అన్నారు. ఇలాంటి ప్రయత్నాలు ముమ్మాటికీ ఆదివాసి జాతి మనుగడకి ప్రమాదకరమని పేర్కొన్నారు. 2024 జనవరి నెల ప్రారంభం నుండి మొదలుపెట్టిన ఆపరేషన్ కగార్ నేటి వరకు వందలాది మంది ఆదివాసీలను, మావోయిస్టు పార్టీ నాయకులు, కార్యకర్తలను ఎన్కౌంటర్ల పేరుతో చంపేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి కూటమి నేతృత్వంలో జరుగుతున్న ఈ మరణకాండపై అన్ని జాతీయ, ప్రాంతీయ పార్టీలు గొంతు ఎత్తాలనే భావన నుండే ఆపరేషన్ కగార్ నిలుపుదల కోసం ఐక్య కార్యాచరణ ఏర్పాటుకు ముందుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ ధర్నాను జయప్రదం చేయుటకు వివిధ వర్గాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు గంగుల దయాకర్, ఎలకంటి రాజేందర్, బండి కోటేశ్వరరావు, బన్న నరసింగం, మన్నే కరుణాకర్, ఎండి అక్బర్, బండి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

-జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి.- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





**రాయపర్తి/ఏప్రిల్ 2(జర్నలిస్ట్ వార్త):** భారత రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. భారత రాజ్యాంగ పరిరక్షణలో భాగంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదాలను ప్రజల్లోకి ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఉద్దేశంతో ఏఐసీసీ నాయకులు రాహుల్ గాంధీ, ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని కాట్రపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తో కలసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మహాత్మ గాంధీ,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలతో ర్యాలీ నిర్వహించారు. సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యత అని, దేశ ప్రజలందరూ రాజ్యాంగ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందని అన్నారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ ఏఐసీసీ నాయకులు రాహుల్ గాంధీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర నిర్వహించి రాజ్యాంగం గొప్ప తనాన్ని ప్రజలకు వివరించారని అన్నారు.కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవమనపరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తి నీ దెబ్బ తీస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఆరు వ్యారంటిలను అమలు చేసిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి వరదరాజేశ్వర్ రావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మద్దలపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు బోమ్మెర కళ్యాణ్,మండల నాయకులు మాచర్ల ప్రభాకర్, రెంటాల గోవర్ధన్ రెడ్డి,పెండ్లి మహేందర్ రెడ్డి, మాందాటి సుదర్శన్ రెడ్డి, ఉల్లెంగుల నర్సయ్య, పాల్వంచ కోటేశ్వర్,గుగులోత్ యాకుబ్ నాయక్,రామా నాయక్,మహిళా నాయకురాలు వనజ రాణి,మునిత తదితరులు పాల్గొన్నారు.

# సాయన్న సేవలు మరువలేనివి

-బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోతె కరుణాకర్ రెడ్డి



**గణపురం/ఏప్రిల్2(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ ఉద్యమకారుడు, దివంగత సాయన్న సేవలు మరువలేనివని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మోతె కరుణాకర్ రెడ్డి అన్నారు. ముక్కెర సాయిలు ప్రథమ వర్ధంతి కార్యక్రమం బుధవారం మండల కేంద్రంలో జరగగా మండల బీఆర్ఎస్ నాయకులు హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ 23 ఏండ్లు సాయన్న బీఆర్ఎస్ పార్టీకి ఎనలేని సేవలు అందించారన్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ఇటు పార్టీ శ్రేణులు, అటు ప్రజల గుండెల్లో అలుపెరగని ఉద్యమ నాయకుడిగా తనదైన ముద్ర వేసున్నారన్నారు. భౌతికంగా సాయన్న మన మధ్య లేకపోయినా ఎప్పుడూ మన మనస్సులోనే ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బైరగాని కుమారస్వామి గౌడ్, భూపాలపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ పోలసాని లక్ష్మీ నరసింహారావు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పుర్ణ చంద్రారెడ్డి, డాక్టర్ జన్నయ్య, కసిరెడ్డి వెంకటరమణారెడ్డి, కట్ల శంకరయ్య, పులిగిల్ల సమ్మయ్య, బత్తిని శివ శంకర్ గౌడ్, తంగెళ్లపెల్లి వెంకట్, ఈర్ల రాజు, ఆలూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాధికారానికి ఏళ్ల తరబడి వికలాంగులు దూరం

- మంత్రివర్గ విస్తరణలో అవకాశం కల్పించాలి - మట్టిని తింటూ నిరసన తెలిపిన వికలాంగులు



**వర్ధన్నపేట/ఏప్రిల్2(జర్నలిస్ట్ వార్త):** ఏండ్ల తరబడి రాజ్యాధికారానికి దూరమైన వికలాంగులకు రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో అవకాశం కల్పించాలని బుదవారం వికలాంగులు మట్టిని తింటూ నిరసన వ్యక్తం చేశారు. భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ బృందం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా మట్టిని తింటూ మంత్రివర్గంలో అవకాశం కల్పించడం, వికలాంగుల సంక్షేమానికి 3000 వేల కోట్లతో ప్రత్యేక బడ్జెట్ ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగుల సమాజానికి అనేక హామీలు ఇచ్చారు. వికలాంగుల ఓట్లను కొల్లగొట్టి ముఖ్యమంత్రిగా గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి తన 15 నెలల పాలనా కాలంలో వికలాంగుల సంక్షేమం మరిచిపోయారన్నారు. ముఖ్యంగా వికలాంగుల సామాజిక వర్గం ఓట్లతోనే అధికారంలోకి వచ్చిన ఆయన సామాజిక వర్గం పైనే అడుగడుగున వివక్షత చూపుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చరిత్రకి ఏక్కుతాడని అన్నారు. ముఖ్యంగా అసెంబ్లీ ఎన్నికల సమయంలో అధికారంలోకి వస్తే అదే నెల నుంచి వికలాంగుల పింఛన్లు 6000 కు పెంచడం, ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలు భర్తీ చేస్తామని, రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటి చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామని అన్నారు. రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి వేరు చేసి, ప్రత్యేక శాఖగా కొనసాగిస్తామన్నారు. ప్రత్యేక అధికారులను నియమించి, వికలాంగుల సంక్షేమానికి పాటు పడతామని చెప్పారు. ముఖ్యంగా రాష్ట్రంలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు జనాభా దామాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చ లేదన్నారు. వికలాంగుల సమాజాన్ని చిన్నచూపు చూస్తున్న ముఖ్యమంత్రి ధోరణిని భారత వికలాంగుల హక్కుల ప్రదర్శన సమితి రాష్ట్ర కమిటీ పక్షాన పూర్తిస్థాయిలో ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన తీరు మార్చుకుని 78 ఏళ్ల స్వతంత్ర రాజ్యాధికారానికి దూరమై దుర్భర జీవితాలు గడుపుతున్న వికలాంగులకు తెలంగాణలో త్వరలో చేపట్టబోయే మంత్రి వర్గ విస్తరణలో తన ప్రభుత్వం అవకాశం కల్పించి, వికలాంగులను రాజ్యాధికారంలో భాగ్యస్వామ్యం చేయాలన్నారు. ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమం కోసం 3000 కోట్లతో ప్రత్యేక బడ్జెట్ ను ప్రవేశపెట్టి వికలాంగుల సంక్షేమానికి పాటుపడాలని డిమాండ్ చేశారు. సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షరీఫ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు, సంఘం రాయపర్తి మండల అధ్యక్షులు ఇస్లావత్ బాలకృష్ణ, జిల్లా నాయకులు పోతురాజు సుధీర్, నియోజకవర్గ నాయకులు లక్ష్మయ్య, చంద్రయ్య, చుక్కయ్య, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అండగా ఉంటుంది



రాయపర్తి/ఏప్రిల్2(జర్నలిస్ట్ వార్త): బాధిత కుటుంబానికి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ అండగా ఉంటుందనీ ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి అన్నారు.మండల కేంద్రానికి పిల్లి కృష్ణకాంత్ ఇటీవల మరణించగా బుధవారం బాధిత కుటుంబానికి పరామర్శించారు.ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్,బిఆర్ఎస్ నేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు గజవెల్లి ప్రసాద్, మాజీ సర్పంచ్ గారే నర్సయ్య,మాజీ ఎంపీటీసీ ఐత రాంచందర్,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్,చిన్నల ఉప్పలయ్య, గబ్బేట యాకయ్య, ఎండీ యూసఫ్, గుడ్ల గురునాథం, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, మైస వెంకటేశం, కిషోర్, ఐత రవి, పిరని రాజు, అశోక్, పిరని రవీందర్, గారే నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక




**నర్సంపేట/ఏప్రిల్2(జర్నలిస్ట్ వార్త):** బుధవారం స్థానిక నర్సంపేట కోర్ట్ లో నూతన బార్ అసోషియేషన్ 2025-26 కార్యవర్గం ఎన్నికైన నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు జూనియర్ సివిల్ జడ్జి బోయిడి వల్లి వెంకటాచంద్ర కి పుష్ప గుచ్ఛం అందించారు.జడ్జి నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బార్ న్యాయవాద బృందం చేత కోర్ట్ ఆవరణ లో వణ ప్రేమీ గోపాలకృష్ణ సన్నయ్య తో మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొడిదెల సంజయ్ కుమార్, సీనియర్ న్యాయవాదులు పింగిలి మాధవ రావు,అంబటి శ్రీనివాస్,తోగరు నరసింహారెడ్డి,కొమ్ము రమేష్ యాదవ్,పుట్టపాక రవి,ఆర్.లక్ష్మీ నారాయణ, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మోటురి రవి, కోశాధికారి దాస్యం.రంగనాథ స్వామి, ఈసీ మెంబెర్స్ బొడ్డుపెల్లి అజయ్,మంకాలి ప్రభాకర్, నారగోని రమేష్, సిలువేరు కిరణ్ కుమార్, ఠాకూర్ సునీత, అంబటి రాజ్ కుమార్, పొనుగోటి అజయ్, బొట్ల పవన్, నాగుల రమేష్, కందకట్ల వీరేశ్, భూక్య సురేష్ తదిరులు ఉన్నారు.

# సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు





**భూపాలపల్లి/ఏప్రిల్2(జర్నలిస్ట్ వార్త):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.బుధవారం ఐడిఓసి కార్యాలయంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూబహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గొప్ప స్వాతంత్ర్య సమర యోధుడని అతని సేవలను కొనియాడారు. సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ కుల, మత, జాతి విభేదాలు లేకుండా సమసమాజ నిర్మాణ స్థాపన కోసం పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు. సర్వాయి పాపన్న 17వ శతాబ్దంలో బహుజన రాజుగా చరిత్రలో నిలిచారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గౌడ కులస్తుల సంక్షేమం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ కార్పోరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, బీసీ సంక్షేమ అధికారి శైలజ, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వేణుగోపాలస్వామి ఆలయ వార్షికోత్సవం.







**సత్తుపల్లి/ఏప్రిల్2(జర్నలిస్టు వార్త):** సత్తుపల్లి పట్టణం జవహర్ నగర్ లోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి దేవాలయ వార్షికోత్సవం వేడుకలను బుధవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మామిడితోరణనం కట్టుట, సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం, లఘు దర్శనం, బాలభాగ నివేదన, సుదర్శన హోమం, స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈసందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారి నీ దర్శించుకొని అన్న ప్రసాదం స్వీకరించారు. అనంతరం సాయంత్రం పట్టణ పురవీధులలో మేళతాళాలతో కళ్యాణ ఉత్సవ మూర్తులను ఊరేగించారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అటానమస్



**నర్సంపేట/ఏప్రిల్2( జర్నలిస్ట్ వార్త):** నర్సంపేటలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అటానమస్ ఇంటర్నల్ క్వాలిటీ అష్యూరెన్స్ సెల్ ఆధ్వర్యంలో బుధవారం విస్తృత సమావేశం నిర్వహించారు . ఈ సమావేశానికి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అధ్యక్షత వహించగా, ఐ క్యూఏ సి కోఆర్డినేటర్ డా. బైరి సత్యనారాయణ ప్రధాన వక్త గా వ్యవహరించారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ కళాశాలలో అన్ని విభాగాలు ప్రతి సెమిస్టర్ లో బోధనతో పాటు, ఆక్షన్ ప్లాన్ ప్రకారం కొన్ని అదనపు కార్యక్రమాలను నిర్వహిస్తూ కళాశాల, విద్యార్థుల సర్వతోముఖభివృద్ధికి కృషి చేయాలనీ కోరారు . కళాశాల ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్ బైరి సత్యనారాయణ ఇన్స్టిట్యూషన్ ఆక్షన్ ప్లాన్ లోని అంశాలను పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరిస్తూ ప్రతి డిపార్ట్మెంట్, ఎన్ సి సి, ఎన్ ఎస్ ఎస్, స్పోర్ట్స్, లైబ్రరీ, టీ ఎస్ కే సి, మహిళా సాధికారిత విభాగం, కెరీర్ గైడెన్స్ లాంటి అంశాలలో చేసిన కార్యక్రమాలను సరైన విదంగా రికార్డు చేస్తూ చేయాల్సిన కార్యకమాలను ప్రతి విభాగం ప్రణాళిక బద్దంగా నిర్వహించాలని కోరారు. రాబోయే విద్య సంవత్సరానికి విద్యార్థుల చేరిక, ఏ.క్యూ.ఏ.ఆర్. లో పొందుపర్చవలసిన అంశాలు,కొత్త బోర్డు అఫ్ స్టడీస్ రూపకల్పన గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో డా.కందాల సత్యనారాయణ, ఎంఎంకె రైముద్దీన్, ఎస్ కమలాకర్, డా.ఎం సోమయ్య, డా.బి.గాయత్రి, డా.రాంబాబు, డా. రాజీరు, రుద్రాణి, రజిత, డా.భూక్య భద్రు, డా. సంధ్య, డా.పూర్ణచందర్, వీరన్న, గణేష్, రమేష్, ఏఓ అనిత, మాధవి, గ్లోరీ, నిజాం, భార్గవి, ఆనందరావు, శ్రీనివాస్, దేవేందర్, లక్ష్మి, దివ్య ఆఫీస్ సిబ్బంది సాల్మన్, వీరన్న, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ కమిటీ సభ్యులకు టీ షర్ట్ లు అందజేత



**రాయపర్తి/ఏప్రిల్ 2(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని కొత్తూరు గ్రామంలో త్వరలో జరగబోయే శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి ఉత్సవాలలో భాగంగా ముదిరాజ్ కమిటీ సభ్యులకు బుధవారం ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో టీ షర్ట్స్ లను మాజీ సర్పంచ్ కంధికట్ల స్వామి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో పోలీసుల అరాచకాలు పెరిగిపోయాయి

### -ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు చేస్తే అక్రమ కేసులు బిఆర్ఎస్ నాయకులు ఉబ్బనీ సింహాద్రి



**రాయపర్తి/ఏప్రిల్2(జర్నలిస్ట్ వార్త):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలంపై ఆందోళన చేస్తున్న విద్యార్థులను,దాన్ని కవరేజ్ చేస్తున్న జర్నలిస్టులను అరెస్ట్ చేయడం దారుణమని బిఆర్ఎస్ మండల యూత్ నాయకులు ఉబ్బని సింహాద్రి అన్నారు.బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణాలో పత్రిక స్వేచ్ఛ,భావ ప్రకటన స్వేచ్ఛ ను ప్రభుత్వం అణచివేస్తుందని అన్నారు.కాంగ్రెస్ పాలనలో జరుగుతున్న అరాచకాలపై రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని,దేశమంతా రాజ్యాంగాన్ని పట్టుకుని తిరుగుతు పత్రికా స్వేచ్ఛపై స్పీచులిచ్చే రాహుల్ గాంధీ తెలంగాణలో సొంత పార్టీ తీరుపై మౌనమెందుకో చెప్పాలని అన్నారు.ద్వంద ప్రమాణాలను పక్కనబెట్టి ఇకనైనా ప్రజాస్వామ్య పాలన చెయ్యాలని పార్టీకి రాహుల్ ఆదేశాలివ్వాలని కోరారు.రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా బిఆర్ఎస్ దే విజయని,కేసీఆర్ సీఎం అయ్యే అవకాశాలు ఉన్నాయనీ అన్నారు.

## 4వ రోజుకు చేరుకున్న భద్రకాళి వసంత నవరాత్రి మహోత్సవాలు



వరంగల్/ఏప్రిల్2(జర్నలిస్ట్ వార్త): వరంగల్ భద్రకాళీ దేవస్థానంలో వసంత నవరాత్ర మహోత్సవములు బుదవారం 4వ, రోజుకు చేరుకున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం సుప్రభాత సేవ, నిత్యాహ్నికం జరుపడిన పిమ్మట కల్పోక్త ప్రకారం వసంత నవరాత్ర ఉత్సవాల సందర్భంగా వివిధ రకాల పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి లక్ష మల్లెపూలతో లక్షపుష్పార్చన జరిపి, అమ్మవారికి నివేదనలు సమర్పించారు. అమ్మవారి దర్శనార్థమై ఆలయానికి వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ చేశారు. లక్షపుష్పార్చన కార్యక్రమానికి వరంగల్ ప్రముఖ న్యాయవాది భాస్కరవజ్ఝల పురుషోత్తం-భవాని దంపతులు వ్యవహరించారని దేవాలయ ఈఓ శేషుభారతి తెలిపారు.

## యల్.ఆర్.యస్ రాయితీ ఈనెల 30 వరకు పొడిగింపు

### -ఈ.వో నాగేశ్వరరావు



కల్లూరు/ఏప్రిల్2(జర్నలిస్ట్ వార్త):లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం(యల్.ఆర్.యస్ ) చెల్లింపులను ఈనెల 30వ తేదీ వరకు పొడిగించినట్లు కల్లూరు మేజర్ గ్రామపంచాయతీ ఈ వో నంది శెట్టి నాగేశ్వరరావు బుధవారం తెలిపారు. 2020 సంవత్సరంలో యల్ ఆర్ యస్ చెల్లించేందుకు ఆన్లైన్లో నమోదు చేసుకున్న వారు మాత్రమే 25 శాతం రాయితీతో చెల్లింపులు చేసుకోవచ్చున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇతర ఏవైనా సందేహాల కోసం గ్రామపంచాయతీ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

# వాటర్ షెడ్ యాత్ర ప్రారంభించిన పాలకుర్తి ఎమ్మెల్యే

**- పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే యశస్విని - రాయపర్తి మహిళలకు వడ్డీ లేని రుణాలు అందజేత**

**- నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవాలి - స్వయం ఉపాధి అవకాశాలు ఏర్పరుచుకోవాలి**






**రాయపర్తి/ఏప్రిల్2(జర్నలిస్ట్ వార్త):** పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి మండలం కొలన్ పల్లి గ్రామంలో వాటర్ షెడ్ యాత్రను బుధవారం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రారంభించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రామంలోని పాఠశాల ప్రాంగణంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాతావరణ సమతుల్యత నీటి సంరక్షణ మాత్రమే కాకుండా, పర్యావరణ పరిరక్షణ ఎంతో కీలకమని అన్నారు. మొక్కలు నాటడం ద్వారా వాతావరణ సమతుల్యత సాధించవచ్చని వివరించారు. పాఠశాల పరిసరాలను హరితమయంగా మార్చడం ద్వారా విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించవచ్చని తెలిపారు. నీటి సంరక్షణ ప్రాధాన్యతతో భూసారం పెంపొందించి, వ్యవసాయాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో వాటర్ షెడ్ ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో ప్రతి గ్రామంలో ప్రజల సహకారంతో నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం ద్వారా భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణాన్ని అందించవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. రాయపర్తి మండలంలోని మహిళలకు ఆర్థిక సహాయంగా 1079 మంది లబ్ధిదారులకు వడ్డీలేని రుణాలను రూ. 2 కోట్లు 9 లక్షల 27 వేల చెక్కుల రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ స్వయం సహాయ సంఘాల (ఎస్.హెచ్.జీలు) అభివృద్ధికి మద్దతుగా గ్రామీణ ప్రాంతాల్లో మహిళల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు వడ్డీలేని రుణాలు అందించడం ముఖ్యమని పేర్కొన్నారు. స్వయం సహాయ సంఘాల ద్వారా మహిళలు స్వయం సమృద్ధి సాధించేందుకు ఈ రుణాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.లబ్ధిదారులు ఈ నిధులను వ్యాపారం లేదా ఇతర స్వయం ఉపాధి అవకాశాల కోసం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి మహిళలకు అవగాహన పెంచడం, వీటిని



సమర్థవంతంగా వినియోగించుకోవడం ఎంతో అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ కౌసల్య దేవి, జిల్లా పంచాయతీ అధికారి కల్పన, జిల్లా హార్టికల్చర్ అధికారి, జిల్లా భూగర్భ జలాల అధికారి అశోక్, అధికారి సంగీత లక్ష్మీ, ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, రైతులు, విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు, యువ నాయకులు, పాల్గొని, పర్యావరణ



పరిరక్షణ, నీటి సంరక్షణ, మహిళా సాధికారతపై అవగాహన చేశారు.

## ప్రయాణికులకు ఓఆర్ఎస్ పంపిణీ

### -రీజినల్ మేనేజర్ సరిరాం





**కల్లూరు/ఏప్రిల్ 2(జర్నలిస్ట్ వార్త):** వేసవిలో ప్రయాణికులు ఆర్టీసీ సిబ్బంది వడదెబ్బకు గురి కాకుండా ఉండేందుకు కల్లూరు నూతన బస్టాండులో ప్రభుత్వ అధికారి నవ్య కాంత్ ఆధ్వర్యంలో ఓ.ఆర్.ఎస్ పాకెట్ల పంపిణీ కార్యక్రమాన్ని ఖమ్మం రీజినల్ మేనేజర్ ఏ సరిరాం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రయాణికులకు స్వాగతం కలిగించేందుకు ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా ఓ.ఆర్. ఎస్ పాకెట్లు నిత్యం అందుబాటులో ఉంటాయని అన్నారు. ఆర్టీసీ సిబ్బంది వడ దెబ్బకు గురి అయినట్లయితే బస్టాండులో నిత్యం అందుబాటులో ఉండే ఓఆర్ఎస్ పాకెట్ను ఉపయోగించుకుని ఉపశమనం పొందాలని ఆయన సూచించారు.ప్రతిరోజు మూడు నెలలపాటు ప్రయాణికులకు ఆర్టీసీ ఉద్యోగులకు మజ్జిగ బస్టాండ్లో దాతలు సహకారంతో ఏర్పాటు చేసినట్లు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు ప్రాంతీయ వైద్యాధికారి నవ్యకాంత మాట్లాడుతూ ఉండేందుకు కల్లూరు బస్టాండ్ నందు గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఓఆర్ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంటాయని ప్రతి ఒక్కరూ వీటిని ఉపయోగించుకొని వేసవిలో వడదెబ్బకు గురి కాకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి , ఖమ్మం డిపో మేనేజర్ దినేష్ కుమార్, వి.బి. వో కిన్నెర ఆనందరావు, కంట్రోలర్స్ యంగల.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## లింగాలలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

### - ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి






కల్లూరు/ఏప్రిల్2(జర్నలిస్ట్ వార్త): మండల పరిధిలో లింగాల గ్రామ పంచాయితీ నందు డి సి యం యస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి, తహశీల్దార్ పులి సాంబశివుడు, వ్యవసాయ అధికారిణి రూప బుధవారం సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు మద్దతు ధర కల్పించాలనే లక్ష్యంతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పంటకు కనీస మద్దతు ధర పొందాలంటే ధాన్యాన్ని బాగా ఆరబెట్టి, చెత్త, తాలు, మట్టి పెడ్డలు, రాళ్ళు లేకుండా శుభ్రపరచాలని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు, చెల్లింపులలో మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ఆన్ లైన్ విధానాన్ని తీసుకువచ్చి దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ధాన్యాన్ని కొనుగోలు చేసి నేరుగా రైతు బ్యాంక్ ఖాతాలోనికి ధాన్యం డబ్బులు జమచేయబడునని అన్నారు. కావున ధాన్యాన్ని డిసిఎంఎస్ ద్వారానే అమ్మకాలు చేసి గిట్టుబాటు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనుగు సత్యంబాబు, దేవరపల్లి వెంకటేశ్వరరావు, ఏఈఓ పవన్ కళ్యాణ్, ఏఎంసి డైరెక్టర్ దేవరపల్లి నాగమణి, దేవరపల్లి శ్రీను, బత్తుల రాము, సెంటర్ ఇన్చార్జి మునిగంటి కృష్ణయ్య, బైర్ల కాంతారావు, తోట సుబ్బారావు, ఉబ్బన బాబురావు, పెదబోయిన శ్రీనివాసరావు, రాజబోయిన శ్రీను, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు



గణపురం/ఏప్రిల్2(జర్నలిస్ట్ వార్త): గణపురం మండల కేంద్రంలో కల్లుగీత కార్మిక సొసైటీ ఆవరణలో మాదాసు రవి గౌడ్ అధ్యక్షతన ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వర్ధంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బత్తిని శివశంకర్ గౌడ్ అధ్యక్షులు కేజీకే ఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మాజీ సర్పంచులు నారగాని దేవేందర్ గౌడ్ మోటపోతుల శివశంకర్ గౌడ్ గౌడ సంగం జిల్లా నాయకులు ల్యాదళ్ల సమ్మయ్య గౌడ్ గుర్రం తిరుపతి గౌడ్ పాలకవర్గ ఉపాధ్యక్షులు కమిటీ సభ్యులు మాజీ సొసైటీ అధ్యక్షులు పాల్గొన్నారు.

## ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి

### -భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే





**భూపాలపల్లి/ఏప్రిల్2(జర్నలిస్ట్ వార్త):** ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ పదవి విరమణ తప్పనిసరి అని, పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. బుధవారం సుదీర్ఘకాలం పోలీసు శాఖకు సేవలందించి పదవీ విరమణ పొందుతున్న ఎస్సై పోరిక లాల్ సింగ్ ను జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కిరణ్ పూలమాల శాలువాతో సత్కరించి బహుమతులు ప్రధానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి రీమార్కులు లేకుండా సర్వీసును పూర్తి చేసి పదవీ విరమణ పొందడం అభినందనీయమని తెలిపారు. కుటుంబానికి దూరంగా ఉంటూ ఎన్నో రకాల త్యాగాలతో పాటు ప్రజలకు సేవలు అందించడం ఎంతో గర్వకారణం అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 1987 వ సంవత్సరంలో లాల్ సింగ్ పోలీసు కానిస్టేబుల్ గా జిల్లా పోలీసు వ్యవస్థలోకి అడుగుపెట్టి దాదాపు 38 సంవత్సరాల పాటు పోలీసు వ్యవస్థకు సేవలు అందించారని, శాంతి భద్రతల పరిరక్షణలో తనవంతు పాత్రను పోషించడం జరిగిందనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బోనాల కిషన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు నగేష్, రత్నం పోలీస్ అధికారుల సంఘం నేత యాది రెడ్డి, పదవి విరమణ పొందుతున్న పొందిన ఎస్సై లాల్ సింగ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆలయానికి గంట బహుకరణ



**పర్వతగిరి/ఏప్రిల్2(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని వడ్లకొండ గ్రామంలో సీతారామచంద్ర స్వామి ఆలయం నూతన నిర్మాణ, ప్రతిష్ట కార్యక్రమానికి పోకల శంకర్, మమత దంపతులు హాజరైనారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రతిష్ఠించనున్న అష్టధాతువులతో తయారు చేసిన 5 కిలోల గంటను ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అమడగాని రాజు, మాజీ ఎంపిటిసి అతి రేవతి కుమారు, వడ్డే కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యం

- ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపు..
- అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలు దేశ సమాజం క్షమించదు..
- జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని క్షేత్ర స్థాయిలో బలంగా తీసుకెళ్ళాల్సిన అవసరం ఉంది..
- చెల్పూర్ లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ..





**గణపురం/ఏప్రిల్2(జర్నలిస్ట్ వార్త):** రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపు ఇచ్చినట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం చెల్పూర్ మేజర్ గ్రామ పంచాయతీలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి ఇతర కాంగ్రెస్ ముఖ్య నేతలతో కలిసి పాల్గొన్నారు. ముందుగా గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూల మాల వేశారు. అనంతరం పీఏసీఎస్ కార్యాలయం నుండి బస్టాండ్ కూడలిలోని గాంధీ విగ్రహం వరకు పాదయాత్రగా చేరుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. గాంధీ అంబేద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే





తల్లాడ/ఏప్రిల్2(జర్నలిస్ట్ వార్త): తల్లాడ మండలం నూతనకల్ గ్రామం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లి గంగాదేవి పాడు ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ నూతన వడ్లు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుని రాజుని చేయడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని మన తెలంగాణ రాష్ట్రంలో రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేసిన ప్రభుత్వం ఏదైనా ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం మన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సన్న రకం వడ్లకి 2320 రూపాయలు, దొడ్డు రకం బియ్యానికి 2300 రూపాయలు కేటాయించిందని రైతులందరూ మాచర్ 17 శాతం వచ్చే విధంగా చూసుకోవాలన్నారు. దళారులు నమ్మి రైతులు మోసపోవద్దని ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు ఒడ్లు అమ్ముకొని అధిక లాభాలు పొందాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, నూతనకల్ గ్రామం సొసైటీ డైరెక్టర్లు, రైతు సోదరులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి లో ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు



**సత్తుపల్లి/ఏప్రిల్2(జర్నలిస్ట్ వార్త):** విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే పదో తరగతి పబ్లిక్ పరీక్షలు బుధవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. మంచి మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొస్తామని చెప్పారు. అదేవిధంగా కొంతమంది పరీక్షలు అంటే మొదటి రోజు భయం వేసిందని తరువాత ఇన్విజిలేటర్లు కౌన్సిలింగ్ ఇవ్వడం భయపడవద్దని చెప్పటం, ప్రశాంత వాతావరణము ఉండటం వలన ఒత్తిడి లేకుండా చాలా చక్కగా ఎగ్జామ్స్ రాశామని చెప్పారు. ఇన్ని రోజులపాటు ఒత్తిడితో ఉన్న విద్యార్థులు పరీక్షలు ముగియడం తో చాలా సంతోషంతో కేరింతల కొడుతూ రిలాక్స్ అయ్యారు. మరి కొంతమంది విద్యార్థులు తమ ఆనందాన్ని కాగితాలను విరచిమ్ముతూ సంతోషంగా కేరింతలు కొట్టారు. 10వ తరగతి పరీక్షలు ముగియడంతో సత్తుపల్లి పట్నంలో సందడి వాతావరణం నెలకొంది. పిల్లల్ని ఇంటికి తీసుకు వెళ్ళడానికి వచ్చిన తల్లిదండ్రులు తో పిల్లలు తమ సంతోషాన్ని పంచుకున్నారు అదేవిధంగా పలువురు విద్యార్థులు పదో తరగతి ముగియడంతో ఇన్ని రోజులు కలిసి ఉండి ఇప్పుడు ఎవరి ఇళ్ళకి వారు వెళుతూ వీడ్కోలు పలుక్కుంటూ కొంచెం బాధగా కనిపించారు. పరీక్షలు ముగిసిన సందర్భంగా సత్తుపల్లి ఎంఈఓ నక్క రాజేశ్వరరావు మాట్లాడుతూ 100% ఉత్తీర్ణత లక్ష్యంతో పనిచేశామని చెప్పారు.

## ప్రతి రేషన్ షాపు లో ప్రధానమంత్రి ఫోటో పెట్టాలి



**వేంసూరు/ఏప్రిల్2(జర్నలిస్టు వార్త):**మండలం లోప్రతి రేషన్ షాపు లో ప్రధానమంత్రి ఫోటో పెట్టాలని వెంసూరు మండల బీజేపీ నాయకులు బుధవారం ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ వేంసూర్ మండలం లో ప్రతి రేషన్ షాపులో నరేంద్ర మోడీ ఫోటో పెట్టాలని,ప్రతి యొక్క రేషన్ లబ్ధిదారునికి గరీబ్ కళ్యాణ్ యోజనలో భాగంగా ప్రతి నెల ఉచితంగా ఇచ్చే బియ్యం యొక్క వివరాలు ఆ బిల్లుల ద్వారా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేంసూరు మండల అధ్యక్షులు గొర్ల ప్రభాకర్ రెడ్డి, మట్ట ప్రసాద్ కౌన్సిల్ సభ్యులు, పరస రాంబాబు, మాదిరాజు శ్రీనివాస్, వేమవరపు అప్పారావు, ఉప్పల కృష్ణ, బండి వెంకటరెడ్డి, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం





నర్సంపేట/ఏప్రిల్2(జర్నలిస్ట్ వార్త): నర్సంపేట పట్టణంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ఆధ్వర్యంలోపాలాభిషేకంచేశారు. గత ఐదు సంవత్సరాల నుండి పేద మధ్యతరగతి ప్రజలకు ఉచిత రేషన్ అందిస్తున్న సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ కి రేషన్ షాప్ దగ్గర పాలాభిషేక కార్యక్రమంలో నిర్వహించగ బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి హాజరై ప్రధానమంత్రి మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం లబ్ధిదారులతో మాట్లాడుతూ ఈ రేషన్ బియ్యం ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద వస్తున్నట్టు లబ్ధిదారులకు వివరించారు. కేంద్ర ప్రభుత్వ సహాయాన్ని క్లుప్తంగా ప్రజలకు తెలిసేవిదంగా బోర్డును ప్రజలందరూ వీక్షించే విధంగా రేషన్ షాప్ ముందు అమర్చడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద ప్రతి సంవత్సరం తెలంగాణకు 10,000 కోట్ల రూపాయలు ఖర్చు కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని, రాష్ట్రంలో ప్రతి ఒక్క లబ్ధిదారునికి ఐదు కిలోల బియ్యం చొప్పున ఇస్తుందని,రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఒక కిలోకి మాత్రమే ఖర్చు భరిస్తుందని తెలిపారు.రైతుల వద్ద నుండి సేకరించే బియ్యానికి, బియ్యం నింపడానికి సంచులకి, సంచులను కట్టే తాడుకి, రవాణాకి, కూలీలకి కేంద్ర ప్రభుత్వమే డబ్బులు చెల్లిస్తుందని వివరించారు. ఈ ప్రక్రియను నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న అప్పుకి వడ్డీతో సహా



కేంద్ర ప్రభుత్వం భరిస్తుందన్నారు.రేషన్ బియ్యం మొత్తం మేమే ఇస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా చెప్పుకుంటున్నారో కాంగ్రెస్ పార్టీ విజ్ఞతకే వదిలేస్తునమన్నారు.కాంగ్రెస్ పార్టీకి ప్రజల మీద చిత్తశుద్ధి ఉంటే అర్హులైన నిరుపేదలందరికీ వెంటనే రేషన్ కార్డులు జారీ చేయాలని, ఆ తర్వాతనే రేషన్ షాపుల, ప్రారంభోత్సవాలు, ఇతర కార్యక్రమాలు చెయ్యాలని డిమాండ్ చేశారు నర్సంపేట నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో ఉన్నటువంటి 182 రేషన్ షాపుల్లో కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి సహాయాన్ని క్లుప్తంగా తెలిపే బోర్డ్లను అమర్చాలని పౌర సరఫరాల శాఖ అధికారులను డిమాండ్ చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్రారెడ్డి ఓబిసి మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ , మాజీ కౌన్సిలర్ బోడ గోల్యా నాయక్, నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ , దుగ్గొండి మండల అధ్యక్షులు నేదురు రాజేందర్ నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్ , ఖానాపురం మండల అధ్యక్షులు రాధారపు అశోక్ , నెక్కొండ మండల అధ్యక్షులు నాయిని అశోక్ , జిల్లా కౌన్సిల్ మెంబర్స్ బుద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి , గంగిడి మహేందర్ రెడ్డి పొదిల్ల రామచందర్ మరియు జల్లి మధు , జిల్లా నాయకులు ఆబోతు రాజు యాదవ్ ,కొంపల్లి రాజు, ముఖిడే ప్రభాకర్, మహిళా మోర్చ నాయకురాలు సూత్రపు సరిత మార్త సంధ్యారాణి, యువ మోర్చ జిల్లా నాయకులు అచ్చ దయాకర్ , కొంకిస విగ్నేష్ గౌడ్ ,మరియు దుగ్యల సమయ్య, జిల్లా ఎస్టీ మోర్చ నాయకులు బానోతు రాజేందర్ మరియు బానోత్ రమేష్ , నర్సంపేట పట్టణ నాయకులు ఠాకూర్ విజయ సింగ్ , కందికొండ శ్రీనివాస్, కాసుల నాగేంద్రబాబు, సామల ప్రవీణ్ కుమార్ , చిలువేరు అన్వేష్ పురాని దేవేందర్ కొండ బత్తుల క్రాంతికుమార్ గారు,చేను నరేష్, చొప్పరి రాజేష్, తౌట%శీ% నిశాంత్, వరంగంటి రాజ్ కుమార్ వివిధ మోర్చాల నాయకులు, పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో నీటి శుద్ధి కేంద్రం ప్రారంభం



పర్వతగిరి/ఏప్రిల్2(జర్నలిస్ట్ వార్త): పర్వతగిరి మండలం రోళ్ళకల్ ప్రాథమికోన్నత పాఠశాలలో కమ్యూనిటీ ప్యూర్ వాటర్ సంస్థ(కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్) ఆధ్వర్యంలో మంచినీటి జలశుద్ధి కేంద్రాన్ని(వాటర్ ప్లాంట్) మండల విద్యాధికారి జి. లింగారెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ నానాటికి భూగర్భ జలాలు అడుగంటుతూ కలుషితమవుతున్నాయని, ఇట్టి కలుషితమైన నీటిని మనం త్రాగడం వలన ఫ్లోరైడ్ ప్రభావితమై అనేక రకాల వ్యాధులు వ్యాపిస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ ఆదేశానుసారం పాఠశాల విద్యార్థులకు పరిశుభ్రమైన నీరు అందించాల్సిన అవసరం ఉన్నదని పేర్కొన్నారు. మండల పరిధిలోని మరికొన్ని పాఠశాలలకు ఈ సదవకాశాన్ని కల్పించాలని ఆయన కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ సంస్థని కోరారు. వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెట్లోజు సురేష్ బాబు, డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ సీ.హెచ్. శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ యం. సుశీల, ఉపాధ్యాయులు ఎల్. విష్ణువర్ధన్, వి. సంపత్, బి. జలేందర్, వి. అరవింద్ కుమార్, గ్రామ ప్రజలు, మహిళా సంఘాల సభ్యులు, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ముప్పారంలో పర్యాటకులను ఆకర్షిస్తున్న శ్రీ ముఖ్యనాథ స్వామి దేవాలయం



- -11వ శతాబ్దంలో నిర్మించిన శ్రీ ముఖ్యనాథ స్వామి దేవాలయం
- -దిన దినము ఆలయ అభివృద్ధి
- -ఆలయ అభివృద్ధికి దాతలు సహకరించాలి



**ధర్మసాగర్/ఏప్రిల్2(జర్నలిస్ట్ వార్త):** కాకతీయ రాజు గణపతి దేవులు 11వ శతాబ్దంలో హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని ముప్పారం గ్రామంలోని ప్రకృతి ఒడిలో నిర్మించి శివుడు ప్రధాన దేవుడుగా ప్రతిష్ఠించిన త్రికూటాలయం, అతి ప్రాచీనమైన శ్రీ ముఖ్యనాథస్వామి దేవాలయం. కాకతీయుల సామ్రాజ్యంలో అంగరంగా వైభవోపేతంగా పూజలతో దేదీప్యమానంగా వెలిగిన దేవాలయం, వారి కాలాంతరం దాడికి గురై కొన్ని వందల యేండ్లుగా పూజలు లేక శిథిలావస్థకు చేరింది. ముప్పారం గ్రామనికి చెందిన శివసాని ప్రవీణ్ అను శివ భక్తునికి తెల్లవారు జామున శివుడు కలలోకి వచ్చి, ముఖ్యనాథస్వామి ఆలయంలో తిరిగి పూజలు జరిగే విధంగా చూడాలని చెప్పడంతో 04 అక్టోబర్ 2021 మాసశివరాత్రి రోజున మొదటగా కొందరు శివ భక్తులు పూజలు చేయడం ప్రారంభించారు. అప్పటి నుండి గ్రామస్థులు కొద్దికొద్దిగా ఆలయంకు రావడం మొదలు పెట్టారు, కార్తీక మాసంలో



పురాతనమైన విఘ్నేశ్వర స్వామి విగ్రహం భక్తులకు దర్శనం ఇవ్వడంతో, స్వామి వారిని ఆలయంలో పెట్టి పూజలు చేయడం కొనసాగించారు. శ్రీ ముఖ్యనాథస్వామి ఆలయంలో శివరాత్రి 2022 ముందు రోజు (సోమవారం) పుట్టను తవ్వుతుండగా పుట్టలో మహాశివలింగం దర్శనం ఇవ్వడంతో, భక్త కోటి జనం స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. ఇక ఆ రోజు నుండి శ్రీ ముఖ్యనాథస్వామి దేవాలయం అభివృద్ధి వైపు అడుగులు వేసింది. దాతల సహకారంతో, దేవాలయం కమిటీ ఆధ్వర్యములో ఆలయానికి శాశ్వత విద్యుత్ లైన్ నిర్మాణం చేశారు. అదే విధంగా ఆలయానికి చెరువు కట్టపైనుండి ప్రత్యేక దారిని కూడా నిర్మించారు. 19 నవంబర్ దినదినం2023 రోజున పరివార దేవతా




సహిత శ్రీ ముఖ్యనాథ స్వామి వారి పునఃప్రాణ ప్రతిష్ట చేయడం జరిగింది. గత 2సంఎఎల నుండి శివపార్వతుల కళ్యాణం జరపడం జరుగుతున్నది.ఆలయ పునర్ వ్యవస్థాపకులు శివసాని ప్రవీణ్ మాట్లాడుతూ. ముప్పారం గ్రామ ప్రజల ప్రోత్సహంతో ఈ శ్రీరామ నవమికి తేది: 06-04-2025 రోజున శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం జరపడానికి నిశ్చయించడమైనది. భక్తులు ఈ మహత్తర కార్యక్రమములో పాల్గొని శ్రీ సీతారామచంద్ర స్వామి వార్ల కృపా కటాక్షములకు పాత్రులు కాగలరని కోరారు.

# బిఆర్ఎస్ పార్టీ గారడీ మాటలు ప్రజలు నమోద్దు

## సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ .

**సత్తుపల్లి/ఏప్రిల్2(జర్నలిస్ట్ వార్త):** బిఆర్ఎస్ పార్టీ గారడీ మాటలు, అబద్దపు మాటలు ప్రజలు ఎవరు నమోద్దని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. రేషన్ షాపు లో సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమని పట్టణంలోని 23 వ వార్డ్ - 5 వ నెంబర్ చౌకదుకాణం శ్రీనివాస్ టాకీస్ రోడ్ లో బుధవారం సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పేద, మధ్యతరగతి ప్రజలకు రేషన్ ద్వారా సన్న బియ్యం అందించటం తెలంగాణ రాష్ట్ర ప్రజల్లో ఎంతో సంతోషం గా వుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు మాత్రమే కాదు ప్రజల కష్టాలు తెలుసుకొని మరెన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నది అని తెలిపారు. రాష్ట్ర మంత్రి బట్టి విక్రమార్క, తుమ్మల, పొంగులేటి ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి చేస్తున్నారన్నారు. సత్తుపల్లిలో పామాయిల్ ఫ్యాక్టరి శంకుస్థాపన చేసిన విషయం విధితమే అన్నారు.





త్వరలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రుల ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్, సత్తుపల్లి ప్రభుత్వం ఆసుపత్రి, కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభం జరుగుతుంది అని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ గారడీ మాటలు, అబద్దపు మాటలు ప్రజలు ఎవరు నమోదన్నారు. ఆర్హులు కు కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు అందుతాయని కార్పొరేషన్ ద్వారా ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ యువత కు ఆర్థిక సహాయం కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుంది అని ఎంఎల్ఏ తెలిపారు. సన్న బియ్యం పతకం కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సందర్బంగా పేద, మధ్య తరగతి కుటుంబాల్లో సంతోషం చూస్తున్నామని తెలిపారు. ప్రజల గుండెల్లో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు నిలుస్తాయి అని ఎంఎల్ఏ తెలిపారు. ఈ కార్యక్రమం ఏం ఆర్ వో, ప్రభుత్వ అధికారులు, మున్సిపల్ అధికారులు, మాజీ కౌన్సిలర్స్, సత్తుపల్లి పట్టణ, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ నాయకులు, కాలనీ వాసులు, మహిళలు పాల్గొన్నారు.

# పంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యల సమ్మె నోటీసు

**పర్వతగిరి/ఏప్రిల్2(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు)అధ్యక్షులు నకరకంటి రామచందర్ అధ్యక్షతన ఎంపీడీఓ మాలోత్ శంకర్ నాయక్ కు సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య హాజరై మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు గత 40 సంవత్సరాలుగా పంచాయతీలనే నమ్ముకుని సేవలు అందిస్తున్నారు. అలాంటి వారికి కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత లేనటువంటి పరిస్థితి దాపురించిందని ఆరోపించారు. వేతనాలు వచ్చిన పరిస్థితి లేదని గత 6 నెలలుగా వేతనాలు ఆగిపోయాయని అన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన



జీఓ నెంబర్ 51 ద్వారా నైపుణ్యం లేని పనులు చేయించడం వల్ల రాష్ట్రంలో 200 పైన కార్మికులు చనిపోయారు. ఇన్సూరెన్స్ సౌకర్యం లేక ఆ కుటుంబాలు వీధిన పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీలలో దాదాపు 90 శాతం దళితులని వివక్షతతో మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయకుండా, ప్రభుత్వం దాటవేత ధోరణి అవలంబిస్తుందని పేర్కొన్నారు. 51 జీవో సవరించాలని, తమ సమస్యలను పరిష్కరించాలని అన్నారు. లేనియెడల ఈనెల 19 తర్వాత రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మెలోకి వెళ తున్నామని వివరించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం సమ్మెలోకి వెళ్లకుండా చర్యలు చేపట్టి, న్యాయం చేయాలని కోరారు. అనంతరం మండల పరిధిలోని నాయకత్వం రాబోయే కాలంలో నిరవధిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు గోపి మండల ప్రధాన కార్యదర్శి చిదురు రజిని బాబు, కార్యదర్శి ఒగ్గు మల్ల రాజసాగర్, ఉపాధ్యక్షులు వద్దే కుమార్, కోశాధికారి గజ్జల మౌనిక, మండల నాయకులు త్రిపురోజు వెంకటేశ్వర్లు, మహేందర్, నోముల ఐలయ్య, ఆబర్ల ఎల్లయ్య, కొయ్యల ప్రభాకర్, డి సురేష్, మాసాని దేవయ్య, వెల్తురు వెంకన్న, రాము, సారయ్య, బొట్ల య్యకమ్మ, ఎల్లమ్మ, ఉప్పలమ్మ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## -మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ఆర్డీవో ఉమారాణి

**చెన్నారావుపేట/ఏప్రిల్2(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్రంలో ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేయడంతోపాటు పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణి కార్యక్రమంలో భాగంగా బుధవారం చెన్నారావుపేట మండలంలోని లింగాపురం గ్రామంలో చౌక ధరల దుకాణంలో సన్న బియ్యం పంపిణి పథకాన్ని ప్రారంభించి లబ్ధిదారులకు సన్న బియ్యం అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలోనే ఎక్కువ శాతం మంది పేదలకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్రం తెలంగాణ అని బడుగు, బలహీన వర్గాల, అణగారిన, దళిత, గిరిజన, మైనారిటీ ప్రజలకు మూడు పూటలా అన్నం పెట్టడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి పేదవానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. బిఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో పేదలను పట్టించుకోలేదని ప్రతి పేదవానికి సన్న బియ్యం పంపిణీ చేయాలన్న విప్లవాత్మకమైన మార్పుకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. రేషన్ కార్డుల మంజూరి విషయంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలను గాలికి వదిలేసిందని విమర్శించారు అది గమనించిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవాడికి తెల్ల రేషన్ కార్డు







అందించాలని నిర్ణయం తీసుకుందని త్వరలోనే అందరికీ రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని పేర్కొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు పేదల గురించి ఆలోచిస్తుందని మరోసారి రుజువైందని చెప్పారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్డీవో పి ఉమారాణి మాట్లాడుతూ దేశ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం ఆలోచన చేసి పేదవాడి కడుపు నింపేందుకు ఈ పథకం తీసుకొచ్చారని పేదలందరు సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. తిమ్మారాయనపాడ్ గ్రామంలో ఎమ్మార్వో పని కుమార్ రేషన్ షాప్ ల ద్వారా సన్న బియ్యం అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బాలకిషన్, మండల రెవిన్యూ అధికారి పిఎస్ ఫణికుమార్, ఎంపీడీఓ నల్ల శ్రీవాణి, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాపురం మాజీ సర్పంచ్ తప్పేట రమేష్, తిమ్మరాన్ పాడ్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఏటుపూరి జయరాజ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మచ్చిక కుమారస్వామి, మాజీ వైస్ ఎంపీపీ పురం రాంబాబు, మాజీ సర్పంచులు మందాటి కుమారస్వామి, అమిరెడ్డి శంకరయ్య, మాజీ సొసైటీ వైస్ చైర్మన్ రాజబోయిన దూడయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పల్లాటి రమేష్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రషీద్, చిన్న గురిజాల గ్రామ పార్టీ అధ్యక్షులు రాగిరి కమలాకర్, కామగోని సూరయ్య, అమిరెడ్డి జయకుమార్, ఎస్ఎంసీ మాజీ చైర్మన్ తాళ్లపెల్లి స్వామి, వెనుకతల ఇంద్రయ్య, బొంత రాజు, గొట్టే శివ కుమార్, గొట్టే ఐలయ్య, చేలగోల రాజు, మైదం అనిల్, భూషణబోయిన ఐలయ్య, రాజబోయిన కుమారస్వామి, పసునూటి పర్శరాములు, నామోజు విద్యాసాగర చారీ, తప్పేట కార్తీక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో సర్వీస్ సేవలు అభినందనీయం.

## సామాజిక కార్యక్రమంలో లతీఫ్ ముందంజ





**వైరా/ఏప్రిల్2(జర్నలిస్ట్ వార్త):** వైరా మండలంలోని లతీఫ్ బాయ్ చేస్తున్న సేవా కార్యక్రమాలు, సామాజిక కార్యక్రమాలు చేయటంలో ముందంజలో నిలుస్తున్నారు. తాను ఉన్న స్థితిలోనే సమాజానికి తన వంతు మంచి చేయాలని దృఢ సంకల్పంతో ఉచిత ఆటో సర్వీస్ తో పాటు, అనేక సామాజిక కార్యక్రమాలు చేయడం తో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే వైరా మండలం సిరిపురం కేజీ గ్రామంలో లతీఫ్ గర్భిణీ స్త్రీలకు గత 5. సంవత్సరములో నుండి ఉచిత సర్వీస్ చేస్తూ గరికపాడు జెడ్ పి ఎస్ ఎస్ 10వ తరగతి విద్యార్థిలకు గత సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఫైనల్ పరీక్ష రాసే విద్యార్థినిలకు 7 రోజులు గరికపాడు హైస్కూల్ నుండి వైరాలోని పరీక్షా కేంద్రాలకు తీసుకువెళ్లి పరీక్ష అనంతరం మరల వారి గ్రామాలకు తీసుకు వెళ్లడం జరిగినది . వేసవి కాలంలో గత ఏడు సంవత్సరముల నుండి చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహాన్ని తీరుస్తున్నారు సిరిపురం కేజీ జెడ్ పి ఎస్ ఎస్ హై స్కూల్ .10.వ.విద్యార్థులకు గత.4. సంవత్సరముల నుండి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి ప్యాడ్స్ పెన్నులు తోపాటు ఫస్ట్ క్లాస్ సెకండ్ క్లాస్ థర్డ్ క్లాస్ లో. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు బహుమతి ఇవ్వడం జరుగుతున్నది అదేవిధంగా 250. మంది గర్భిణీ స్త్రీలకు ఉచిత సర్వీస్ అందించడం జరిగింది దాచాపురం గరికపాడు లింగన్నపాలెం విప్పలమడక నారపనేనిపల్లి గౌండ్ల పాలెం పూసలపాడు పుణ్యపురం స్నానాల లక్ష్మీపురం ముసలమడుగు గండుగల పాడు స్టేజి పినపాక పాత పినపాక పరిసర గ్రామాల గర్భిణీ స్త్రీలు ఈ ఉచిత ఆటో సర్వీస్ ను వినియోగించుకోగలరు ఈ ఆటో సర్వీస్ .24 . అందుబాటులో ఉంటుంది . లతీఫ్ అన్నారు.

# ప్రారంభమైన ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు







**పర్వతగిరి/ఏప్రిల్2(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని వడ్లకొండ గ్రామంలో సీతారామచంద్రస్వామి ఆలయ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు కార్యక్రమంలో భాగంగా సామూహిక హోమ కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం వేళలో విగ్రహాలకు, ధ్వజస్తంభానికి జలాధివాసం, దాన్యాదివాసం కార్యక్రమాలు చేపట్టారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఆలయ విగ్రహాల ప్రతిష్టతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గురు, శుక్రవారాల్లో పూజా కార్యక్రమాలు ఉంటాయని ఆలయ కమిటీ బాధ్యులు తెలిపారు.

# ఈ సొసైటీ ద్వారా పలు సామాజిక కార్యక్రమాలు







**తల్లాడ/ఏప్రిల్2(జర్నలిస్ట్ వార్త):** ఈ సొసైటీ ద్వారా పలు సామాజిక కార్యక్రమాలు చేస్తున్నామని హ్యూమన్ రైట్స్ సొసైటీ తల్లాడ మండల అధ్యక్షులు ఆదూరి బాబురావు అన్నారు. బుధవారం తల్లాడ మండల హ్యూమన్ రైట్స్ సొసైటీ అధ్యక్షులు ఆదూరి బాబురావు కి ఎస్ ఐ చేతులమీదుగా ఐడెంటిటీ కార్డు అందజేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ వైద్యాధికారి రత్న మనోహర్ ని కలిసి సంస్థ కార్యక్రమాలకు , సహకరించాలని హ్యూమన్ రైట్స్ సొసైటీ సభ్యులు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మండల కేంద్రం లో ఆశా కార్యకర్తలకు, డ్వాక్రా మహిళలకు, అంగన్వాడీ టీచర్ లకు, ఫీల్డ్ అసిస్టెంట్ లకు, హైస్కూల్ విద్యార్థులకు మానవ హక్కులు - చట్టాలపై అవగాహన కల్పిస్తున్నామని. అందులో భాగంగా తల్లాడ మండలం వచ్చామని ఎస్. ఐ.కొండలరావు వివరించారు. ఈ సందర్భంగా హ్యూమన్ రైట్స్ సొసైటీ ద్వారా చేస్తున్న కార్యక్రమాల ఆల్బమ్ ను ఎస్ ఐ చూసి సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ సొసైటీ కో ఫౌండర్, బహుజన అభ్యుదయ సేవా సమితి అధ్యక్షురాలు ఆదూరి మణి, సంస్థ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గంజాయి కుమారి, తల్లాడ మండల అధ్యక్షులు ఆదూరి బాబురావు, కలకొడిమ మాజీ యం.పి.టి.సి ఆదూరి శ్రీను యం ఆర్ పి యస్ మీడియా వింగ్ జిల్లా కో ఆర్డినేటర్ ఆదూరి రవి, ఆదూరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలాన్ని ఆపాలి

## సిపిఎం డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ



**తల్లాడ/ఏప్రిల్2(జర్నలిస్ట్ వార్త):** సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలాన్ని ఆపాలని సిపిఎం డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ అన్నారు. బుధవారం సిపిఎం, రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలో 400 ఎకరాల భూముల వేలాన్ని ఆపాలని సిపిఎం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రభుత్వం నిర్ణయాలని సిపిఎం తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు భూముల వేలాన్ని అడ్డుకున్న విద్యార్థులను పోలీసులు దౌర్జన్య అరెస్టు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రభుత్వ భూములు అమ్ముకోవడంతో ఆదాయం సమకూర్చుకోవాలని ప్రభుత్వ ఆలోచన సరైనది కాదని ప్రకృతిని కాపాడాల్సిన ప్రభుత్వాలే ప్రకృతిని నాశనం చేస్తున్నారని దీంతో అడవుల్లో ప్రకృతిని భూమిలో నివసిస్తున్న జంతువులని రోడ్లపైకి వచ్చేలా చేస్తున్నారని చెట్లను పెంచాల్సిన ప్రభుత్వమే చెట్లని కూల్చి ఆ భూమిని ప్రభుత్వ రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కార్పొరేట్ సంస్థలకు వ్యాపారానికి అంటగడితే ప్రజల ఆస్తులకు రక్షణ ఎక్కడదని ఆయన ప్రశ్నించారు. దీనిపై పోరాడుతున్న విద్యార్థులకు రక్షణ లేకపోగా వారిపై తప్పుడు కేసులు బనాయించి వారి జీవితాలను అగ్ని గోచరంగా చేస్తున్న ప్రభుత్వాన్ని వారిని నిర్లక్ష్య వ్యవహారాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని దీనిపై వెంటనే అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి హెచ్ సి యు భూములను కాపాడాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు మండల కమిటీ సభ్యులు నల్లమోతు మోహన్ రావు చల్లా నాగేశ్వరావు సత్తెనపల్లి నరేష్ షేక్ మస్తాన్ రాజు బోయిన సైదులు బస్వీరెడ్డి రాములు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధురాలిని నమ్మించిన కేటుగాడు

## - మూడు లక్షల రూపాయలతో పరార్ - గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు

**వర్ధన్నపేట/ఏప్రిల్2(జర్నలిస్ట్ వార్త):** వృద్ధురాలిని నమ్మించి మూడు లక్షల రూపాయలతో ఓ కేటుగాడు పరారైన ఘటన బుధవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వర్ధన్నపేటకు చెందిన నందనం భారతమ్మ అనే వృద్ధురాలు ఎస్బిఐ బ్యాంకులో 3 లక్షల రూపాయలు బ్యాంకు నుంచి విడిపించింది. అది గమనించిన ఓ గుర్తు తెలియని వ్యక్తి వృద్ధురాలిని ఆమెకు తెలియకుండా వెంబడించాడు. ఆమె డబ్బులు డ్రా చేసి బ్యాంకు నుంచి బయటకు వెళ్ళింది. ఈ సందర్భంలో డబ్బులు కాజేసిన ఆ వ్యక్తి ఆమెతో మాటామాట కలిపి, తన బైక్(స్కూటీ)పై దిగబెడతానని ఆమెను నమ్మించాడు. అనంతరం ఆమె అతని మోసపూరిత మాటలను నమ్మి మోసపోయింది. గుర్తు తెలియని కేటుగాడు ఆమె డ్రా చేసిన మూడు లక్షల రూపాయలతో పరారయ్యేంత వరకు



వృద్ధురాలు నందనం భారతమ్మ

అతను మోసగాడని ఆమె తెలియలేదు. దీంతో మోసపోయిన వృద్ధురాలు లబోదిబో మంటూ తల బాదుకుంది. అప్పటికే లక్షలు స్వాధీనం చేసుకున్న దొంగ కనిపించకుండా వెళ్ళిపోయాడు. గుర్తు తెలియని వ్యక్తి మూడు లక్షల రూపాయలు ఎత్తుకెళ్లాడని ఆమె స్థానిక పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. ఇట్టి విషయమై కేసు నమోదు చేసిన పోలీసులు పరారైన దొంగ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. బ్యాంకు వద్ద నుంచి తన స్కూటీపై వెళుతున్న ఆ వ్యక్తి సిసి పోటేజ్ పోలీసులు వైరల్ చేశారు. వృద్ధురాలిని మోసం చేసి మూడు లక్షల రూపాయలు దోచుకెళ్లిన వ్యక్తి ఆచూకీ తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని వాట్సప్ స్టేటస్ లో ప్రచారం చేస్తూ కోరుతున్నారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.



పరారైన మోసగాని సీసీ పోటేజ్

# 'మ్యాడ్' హీరో సంగీత్ శోభన్ తో కొత్త సినిమా ప్రకటించిన మెగా డాటర్ నిహారిక

మెగా డాటర్ నిహారిక కొణిదెల గతేడాది కమిటీ కుర్రోళ్లు సినిమాతో నిర్మాతగా మారిన విషయం తెలిసిందే. తన పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌లో కొత్త డైరెక్టర్, కొత్త నటీనటులతో చిన్న సినిమాగా వచ్చిన కమిటీ కుర్రోళ్లు చిత్రం రూ. 50 కోట్ల వసూళ్లు సాధించింది. ఇప్పుడు నిహారిక నిర్మాతగా రెండో సినిమా వస్తోంది. నేడు నిహారిక తన రెండు సినిమాని అధికారికంగా ప్రకటించారు. ఈ సినిమాకు మానస శర్మ దర్శకత్వం వహిస్తున్నారు. మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ చిత్రాల్లో అద్భుతమైన నటనతో ఆకట్టుకున్న యువ కథానాయకుడు సంగీత్ శోభన్ ఈ చిత్రంలో హీరోగా నటిస్తున్నారు. సంగీత్ సోలో హీరోగా నటించనున్న తొలి సినిమా ఇదే. ఇది వరకే నిహారిక రూపొందించిన వెబ్ ప్రాజెక్ట్‌లో హీరో సంగీత్ శోభన్, డైరెక్టర్ మానస శర్మ భాగమయ్యారు. జీ5తో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ రూపొందించిన వెబ్ సిరీస్ 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ'కి మానస శర్మ రచయితగా... సోనీ లివ్ రూపొందించిన 'బెంచ్ లైఫ్'కి దర్శకురాలిగా పని చేశారు. తాజాగా పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ రూపొందించనున్న ఈ సినిమాతో మానస శర్మ ఫీచర్ ఫిల్మ్ డైరెక్టర్‌గా అరంగేట్రం చేస్తున్నారు. ఈ చిత్రానికి మానస శర్మ కథను అందించగా మహేశ్ ఉప్పల కో రైటర్‌గా స్క్రీన్ ప్లే, డైలాగ్స్ అందించారు. మన్యం రమేశ్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.




# మిరాయ్‌లో రానా?

గతేడాది సంక్రాంతికి చిన్న సినిమాగా రిలీజైన హను మాన్ మూవీతో ఎవరూ ఊహించని బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్నాడు తేజ సజ్జ. ఆ సినిమాతో తేజ క్రేజ్ పూర్తిగా మారిపోయింది. ఒక్కసారిగా అతనికి పాన్ ఇండియా లెవెల్ లో ఫాలోయింగ్ ఏర్పడింది. ఒక్క మాటలో చెప్పాలంటే హను మాన్ సినిమా యంగ్ హీరో తేజ సజ్జ స్థాయిని అమాంతం పెంచేసింది. హను మాన్ తో వచ్చిన క్రేజ్ ను నిలుపుకోవాలనే ఉద్దేశంతో తేజ తన తర్వాతి సినిమాల ఎంపిక విషయంలో ఎంతో ఆచితూచి వ్యవహరిస్తున్నాడు. ప్రస్తుతం తేజ మిరాయ్ అనే సినిమాలో నటిస్తున్నాడు. ముందుగా ఈ సినిమాను చిన్న స్థాయిలోనే మొదలుపెట్టారు. కానీ హను మాన్ తర్వాత తేజ స్థాయి పెరగడంతో సినిమా స్థాయిని కూడా పెంచారు. ! కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీ కూడా సూపర్ హీరో సినిమాగానే తెరకెక్కుతుంది. ఈ సినిమాపై ఇప్పటికే ఆడియన్స్ లో మంచి అంచనాలున్నాయి. మిరాయ్ లో మంచు మనోజ్ విలన్ పాత్రలో నటిస్తుండగా, ఇప్పుడు ఈ సినిమా గురించి మరో ఇంట్రెస్టింగ్ న్యూస్ సోషల్ మీడియాలో వినిపిస్తోంది. మిరాయ్ లో ఓ క్రేజీ యాక్టర్ యాడ్ అవుతున్నట్టు సమాచారం. అతను మరెవరో కాదు దగ్గుబాటి రానా. మిరాయ్ లో రానా ఓ పవర్‌ఫుల్ పాత్రలో నటించనున్నట్టు చిత్ర యూనిట్ ద్వారా సమాచారం అందుతుంది. ఇప్పుడు రానా చేస్తున్న ఈ క్యారెక్టర్ ను ముందుగా దుల్కర్ సల్మాన్ తో చేయించాలని దర్శకనిర్మాతలు అనుకున్నారట. కానీ ఆయన బిజీగా ఉండి కాల్షీట్స్ ఖాళీగా లేకపోవడంతో ఇప్పుడు ఆ పాత్ర రానా దగ్గరకు వెళ్లినట్టు తెలుస్తోంది. ఈ సినిమాలో తేజ సజ్జకు జోడీగా రితికా నాయర్ నటిస్తుండగా, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఈ సినిమాను భారీ బడ్జెట్ తో నిర్మిస్తోంది. ముందు చిన్న బడ్జెట్ తో మొదలైన ఈ సినిమా ఇప్పుడు తేజ క్రేజ్ ను దృష్టిలో పెట్టుకుని బడ్జెట్ ను భారీగా పెంచారని తెలుస్తోంది. ఈగల్ సినిమా తర్వాత కార్తీక్ ఘట్టమనేని డైరెక్ట్ చేస్తున్న సినిమా ఇదే. ఈ సినిమాతో ఎలాగైనా తన సత్తా చాటాలని చూస్తున్నాడు కార్తీక్.



# 'విశ్వంభర' కోసం చిరుసాంగ్

మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం నటిస్తున్న చిత్రం 'విశ్వంభర'. బింబిసార ఫేం డైరెక్టర్ వశిష్ట తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో చిరు సరసన త్రిష నటిస్తోంది. ఈ మూవీని యూవి క్రియేషన్స్ భారీ ఎత్తున నిర్మిస్తోంది. భారీ అంచనాల మధ్య రూపొందుతున్నఈ సినిమా కోసం మెగా అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈక్రమంలో ఓ ఆసక్తికర వార్తా టాలీవుడ్ సర్కిల్లో చక్కర్లు కొడుతోంది. ఈ సినిమాలో చిరుతో ఓ సాంగ్ పాడించేందుకు మేకర్స్ సిద్ధమైనట్లు సమాచారం. ఇప్పటికే సాంగ్ పాడేందుకు చిరు ఓకే చెప్పినట్లు తెలుస్తోంది. దీనిపై మేకర్స్ త్వరలోనే అధికారిక ప్రకటన చేయనున్నట్లు వార్తలొస్తున్నాయి. గతంలో చిరు.. మృగరాజు సినిమాతోపాటు పలు సినిమాలో పాటలు పాడి అలరించారు. చాలా కాలం తర్వాత మరోసారి మెగాస్టార్ తన గాత్రంతో అలరించనున్నారు.



# కథ తప్ప నేనేం పట్టించుకోను: నాని



విజయాల పరంపర కొనసాగిస్తున్న తాను సక్సెస్ ఫుల్ డైరెక్టర్లతోనే చేయొచ్చు, అయితే పరాజయాలు ఎదుర్కొంటున్న దర్శకులతోనూ నటించానని హీరో నాని అన్నారు. కథ నచ్చితే చాలు, మిగతా విషయాలను పట్టించుకోనని ఆయన స్పష్టం చేశారు.హీరోగా, నిర్మాతగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నాని, ప్రస్తుతం కథానాయకుడిగా హిట్ 3, ది ప్యారడైజ్ సినిమాలతో బిజీగా ఉన్నారు. ఇటీవల ఆయన కోర్ట్ మూవీని నిర్మించిన విషయం తెలిసిందే.తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాల గురించి మాట్లాడారు. కథల ఎంపిక విషయంలో తన నిర్ణయాలు చూసి చాలామంది ఆశ్చర్యపోయేవారని అన్నారు. కథల ఎంపికకు ప్రత్యేకంగా ఫార్ములా ఏమీ లేదని, ప్రేక్షకుల కోణంలోంచి చూస్తానని తెలిపారు. తాను నిర్మించిన కోర్ట్ మూవీని థియేటర్‌లో చూడటానికి ఎవరూ రారని, ఇది ఓటీటీ సినిమా అని చాలామంది అన్నారని గుర్తు చేశారు.చిన్న సినిమాలను థియేటర్లలో చూసేందుకు ఎవరు వస్తారని చాలామంది ప్రశ్నించారని, తన కార్యాలయంలో పనిచేసేవారు సైతం సందేహాలు వ్యక్తం చేశారని నాని అన్నారు. అయితే ఎడిటింగ్ రూమ్‌లో సినిమా చూసిన వెంటనే ఇది బ్లాక్‌బస్టర్ అవుతుందని చెప్పానని ఆయన గుర్తు చేసుకున్నారు.

# డ్రాగన్ బ్యూటీ క్రేజ్



ఎన్ని సినిమాలు చేశామన్నది కాదు ఎప్పుడు పాపులర్ అయ్యామన్నది ముఖ్యం అన్నట్టుగా ఇండస్ట్రీకి వచ్చి ఎన్నాళ్లయ్యింది అన్నది కాదు. ఎప్పుడు క్రేజ్ తెచ్చుకున్నాం అన్నది హీరోయిన్స్ కి లెక్క ఉంటుంది. అలా చేస్తున్న సినిమాలతో సినిమా సినిమాకు తమ రేంజ్ పెంచుకునే వారిలో చాలామంది భామలు ఉండగా వారిలో కొత్తగా డ్రాగన్ బ్యూటీ కయదు లోహర్ చేరింది. ప్రదీప్ రంగనాథన్ తో డ్రాగన్ సినిమాలో అమ్మడు నటించగా ఆ సినిమాతో సూపర్ పాపులారిటీ తెచ్చుకుంది. %ఐతే ఈ సినిమాలో ఆమె పర్ఫార్మెన్స్ కి అదిరిపోయే మార్కులు పడ్డాయి. డ్రాగన్ ముందు వరకు కయదు రేంజ్ వేరు. ఆ సినిమా రిలీజ్ అయ్యాక కయదు లెవెల్ మారిపోయింది. డ్రాగన్ హిట్ తో యూత్ లో కయదుకి సూపర్ ఫాలోయింగ్ ఏర్పడింది. ఐతే డ్రాగన్ బ్యూటీ తన పాపులారిటీకి తగినట్టుగానే ప్లానింగ్ చేస్తుంది.

ఇప్పటికే తెలుగు, తమిళ్ లో వరుస ఆఫర్లు అందుకుంటుంది కయదు. అనుదీప్ కెవి, విశ్వక్ సేన్ కాంబినేషన్ లో వస్తున్న సినిమాలో అమ్మడు లక్కీ ఛాన్స్ అందుకుంది. జాతిరత్నాలు సినిమా డైరెక్టర్, మాస్ కా దాస్ విశ్వక్ సేన్ హీరో కాబట్టి ఈ సినిమా తప్పనిసరిగా కయదుకి మంచి హిట్ ఇస్తుందని నమ్ముతున్నారు. ఇదిలాఉంటే అమ్మడు సోషల్ మీడియా లో కూడా సందడి చేస్తుంది.ఆడియన్స్ లో తనకు వచ్చిన ఈ ఐడెంటిటీని మరింత పెంచుకునేలా చేస్తుంది కయదు లోహార్. అమ్మడు ఇలా ఫోటో షేర్ చేస్తే చాలు అలా వైరల్ అయిపోతున్నాయి. ముఖ్యంగా తెలుగు ఆడియన్స్ అయితే కయదు అంటే చాలా క్రేజీగా ఉన్నారు. ఆల్రెడీ కయదు టాలెంట్ చూసే శ్రీవిష్ణు అల్లూరి సినిమాకు ఆమెకు తీసుకున్నాడు. కానీ ఆ సినిమా వర్క్ అవుట్ కాకపోవడంతో ఆమెను ఎవరు పట్టించుకోలేదు. డ్రాగన్ సినిమా సక్సెస్ తర్వాత శ్రీవిష్ణు అల్లూరి సినిమా వీడియోస్ ట్రెండ్ అయ్యాయంటే కయదుకి తెలుగులో ఉన్న ఫాలోయింగ్ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు.

ఐతే పాపులారిటీ అందరికీ వస్తుంది కానీ దాన్ని సక్సెస్ ఫుల్ కెరీర్ గా మలచుకోవడంలోనే కథానాయికల క్లవర్ నెస్ ఆధారపడి ఉంటుంది. అందుకే కయదు కూడా మంచి ప్లానింగ్ తోనే సినిమాలు చేస్తున్నట్టు తెలుస్తుంది. మరి తెలుగులో అమ్మడికి వచ్చిన ఈ క్రేజ్ తో స్టార్ హీరోయిన్ రేంజ్ కి వెళ్లేలా తన సినిమాల సెలక్షన్ ఉంటుందా లేదా అన్నది చూడాలి.

# కమిట్‌మెంట్ అడిగారంటూ ఓపెనైన నటి

టాలీవుడ్ లో వరుస చిత్రాల్లో నటిస్తోంది రెబా మోనికా జాన్. జారుకండి అనే తమిళ చిత్రంతో కెరీర్ ప్రారంభించిన రెబా తెలుగులోను పలు చిత్రాల్లో నటించింది. శ్రీవిష్ణు సమాజవరగమనలో నటించింది. ఇటీవలే మ్యాడ్ స్క్వేర్ లో చిన్న పాత్రలో నటించింది. కానీ పెద్ద ఇంపాక్ట్ చూపించింది. ఈ సందర్భంగా మ్యాడ్ స్క్వేర్ లో అవకాశం కల్పించిన నిర్మాతలు, ఇతర బృందానికి రెబా మోనికా జాన్ అభినందనలు తెలిపింది. %తాజాగా ఓ చాటింగ్ సెషన్ లో కెరీర్ ఆరంభంలో తనకు ఎదురైన కాస్టింగ్ కౌచ్ గురించి మాట్లాడి షాకిచ్చింది. అవకాశాల కోసం వెతుకుతున్న క్రమంలో తనను కమిట్ మెంట్ అడిగారని చెప్పిన రెబా.. కొందరైతే డేటింగ్ కి వస్తావా? అని కూడా అడిగినట్టు తెలిపింది. కొందరు ఎలాంటి భయం లేకుండా ఇలాంటివి అడిగేస్తారని తెలిపింది. .. రెబా తనదైన అందం, నటన, అద్భుతమైన స్పీచ్ లతో హృదయాలను గెలుచుకుంటోంది. టాలీవుడ్ కోలీవుడ్ సహా మాలీవుడ్ లోను నటిస్తోంది. రెబా కాస్టింగ్ కౌచ్ అనుభవంపై ఓపెన్ అయిన వీడియో క్లిప్ ఇప్పుడు ఇంటర్నెట్‌లో వైరల్ గా మారింది. ఐదేళ్ల క్రితం మీటూ ఉద్యమం ప్రారంభమైనప్పటి నుంచి చాలా మంది కథానాయికలు లైంగిక వేధింపుల గురించి బహిరంగంగా మాట్లాడారు. రెబా మౌనిక ఇప్పుడు ఓపెన్ గా తనకు ఎదురైన వేధింపుల గురించి ప్రకటించింది. అయితే బహిరంగంగా వేదికలపై ఇలాంటి ప్రకటనలు చేసేవారికి ఇటీవల అవకాశాలు తగ్గుతున్నాయ్. అయినా ధైర్యంగా మాట్లాడకపోతే ఎప్పటికీ ఈ పరిస్థితి మారదు.


రెబా మోనికా జాన్.